అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భూవనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీక విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 203 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 01 ఆదివారం సెప్టెంబరు 2024 పేజీలు: 12 వెల: రూ. 6/-



# రేవంత్ టార్గెట్ ?




## ఓవైసీ ఫ్యామిలీతో అమీ తుమీ

## కాలు దువ్వడంపై సొంత పార్టీలో జోరుగా చర్చ

## రాష్ట్రంలో బలపడుతున్న కాషాయ పార్టీ

## బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బతీయడమే లక్ష్యం

## వచ్చే ఎన్నికల కోసం సీఎం రేవంత్ వ్యూహం

" తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలపడుతుంది. 2023 ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ స్థానాలు దక్కించుకుంది. ఎనిమిది అసెంబ్లీ స్థానాలను గెలుచుకుని సత్తా చాటింది. పార్లమెంటు ఎన్నికల్లోనూ ఊహించని విధంగా ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాల్లో కాషాయ జెండా ఎగిరింది. 2019 ఎన్నికలలో కేవలం నాలుగు స్థానాలకే పరిమితమయిన బీజేపీ దానికి రెట్టింపు స్థానాలను సాధించగలిగింది. తెలంగాణలో బీజేపీ బలపడటానికి గల కారణాలు అనేకం ఉన్నాయి. ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీ ఒవైసీ పార్టీతో అంటకాగింది. దాని ఫలితంగా హిందుత్వ వాదులు ఎక్కువ మంది బీజేపీ పట్ల ఆకర్షితులయ్యారు. ఈ లెక్కన చూస్తే కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కన్నా బీజేపీ ప్రధాన శత్రువు అయి కూర్చునే ప్రమాదముందని రేవంత్ రెడ్డి అంచనా వేస్తున్నారు. "

**హైదరాబాద్, ఆగస్టు 31** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా వ్యూహంతో వెళుతున్నారు. ఒవైసీ కుటుంబంతో నేరుగా వైరం పెట్టుకుంటున్నారు. ఎవరినీ వదిలేది లేదని, ఒవైసీ అయినా.. మల్లారెడ్డి అయినా విద్యాసంస్థల పేరుతో చెరువుల్లో, నాలాల మీద అక్రమంగా నిర్మించిన కట్టడాలను వదిలిపెట్టేది లేదని తెలిపారు. ఈ విషయంలో ఒవైసీతో సహా ఎవరైనా ఒకటేనని కుండబద్దలు కొట్టేశారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. ఒవైసీ ఫ్యామిలీతో సత్సంబంధాలు నెరపాల్సిన సమయంలో రేవంత్ ఎందుకు ఇలాంటి అడుగులు వేస్తున్నారన్న విషయంపై సొంత పార్టీలోనూ చర్చ జరుగుతుంది. అయితే హైడ్రా ఏర్పాటు చేయడానికి బలమైన కారణమున్నట్లే.. ఒవైసీ కుటుంబంపై కాలు దువ్వడానికి కూడా మరొక రీజన్ కూడా ఉందంటున్నారు. రాజకీయంగా బీజేపీని దెబ్బతీసేందుకే ఈ రకమైన ఎత్తుగడలకు

మిగతా 2లో

## పిసిసి అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ?

ఖారారు చేసిన అధిష్టానం ప్రకటించడమే ఆలస్యం !

పశ్చిమ బెంగాల్ పిసిసి చీఫ్‌గా దీపాదాస్ మున్షీ,

కేరళ పిసిసి అధ్యక్షుడుగా కెసి. వేణుగోపాల్

టిపిసిసి చీఫ్ పదవిపై నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. తెలంగాణ పిసిసి చీఫ్ ఎవరనేది తేలిపోనుంది. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పిసిసి చీఫ్ పేరును ఖారారు చేసినట్లు తెలుస్తోంది.

2



## వర్ష బీభత్సం

23 జిల్లాలకు రెడ్ అలర్ట్

మరో రెండ్రోజులు అత్యంత భారీ వర్షాలు

వేర్వేరు చోట్ల ముగ్గురు మృతి

కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేయండి

తక్షణ సహాయ చర్యలు చేపట్టండి: సీఎం రేవంత్

2



## పలువురు ఐఏఎస్‌ల బదిలీ

### అదనపు బాధ్యతలు

### ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతి కుమారి

తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ డైరెక్టర్‌గా కే సురేంద్ర మోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పింది.

2




## గగన్ పహాడ్‌లో 'హైడ్రా' కొరడా

భారీ బందోబస్తు నడుమ తొలగింపు

వర్షంలోనూ కూల్చివేతలు

అనుమతులిచ్చిన అధికారులపై చర్యలకు హైడ్రా సిద్ధం



**హైదరాబాద్, ఆగస్టు 31,** హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపై 'హైడ్రా' కొరడా ఝుళిపిస్తోంది. శనివారం ఉదయం గగన్ పహాడ్‌లో అక్రమ కట్టడాలను కూల్చేశారు. గతంలో పలుమార్లు నోటీసులిచ్చినా పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. భారీ బందోబస్తు మధ్య అప్పా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు. కూల్చివేతల సమయంలో ఎవరినీ అనుమతించలేదు. చెరువు మొత్తం విస్తీర్ణం 34 ఎకరాలు కాగా.. ఇందులో 3 ఎకరాలు కబ్జా చేసి గోడౌన్లు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. దాదాపు 15 ఎకరాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా యంత్రాంగం తొలగిస్తోంది. మొత్తం 13 అక్రమ నిర్మాణాలు గుర్తించిన అధికారులు.. ఇప్పటివరకూ 2 రెండు నిర్మాణాలను కూల్చేశారు. భారీ వర్షంలోనూ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. మరోవైపు, అమీన్ పూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం పర్యటించి పలు చెరువులను పరిశీలించనున్నారు. వెంకటరమణ కాలనీ

మిగతా 2లో

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా

## మృదుల

ఉన్నత విద్యాసంస్థల కోటాలో కేంద్రా విద్యాశాఖ ఎంపిక

5న రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు

2



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మృదుల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని అందజేసే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు తెలంగాణకు చెందిన డాక్టర్ నందవరం మృదుల ఎంపికయ్యారు.

## దళిత ఎమ్మెల్యేకి అవమానం

మంత్రుల పర్యటనలో గుర్తు పట్టని పోలీసులు

అసహనంతో తిరిగి వెళ్లిపోయిన ఎమ్మెల్యే

2

నకిరేకల్ దళిత ఎమ్మెల్యే వేముల వీరేశంకు అవమానం జరిగింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో ఎమ్మెల్యే వీరేశాన్ని పోలీసులు గుర్తుపట్టలేదు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికేందుకు పోలీసులు వీరేశాన్ని లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో వేముల వీరేశం అలిగి వెళ్లిపోయారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### పిసిసి అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ?

**హైదరాబాద్ ఆగష్టు 31** టిపిసిసి చీఫ్ పదవిపై నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. తెలంగాణ పిసిసి చీఫ్ ఎవరనేది తేలిపోనుంది. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పిసిసి చీఫ్ పేరును ఖారారు చేసినట్లు తెలుస్తోంది. దాన్ని అధికారికంగా ప్రకటించడమే ఆలస్యం.తెలంగాణతో పాటు మూడు రాష్ట్రాలకు కొత్త పిసిసి చీఫ్‌లపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు పూర్తి చేసింది. మూడు రాష్ట్రాలను పిసిసి చీఫ్‌లను ఏఐసిసి ప్రకటించనుంది. నేటి సాయంత్రం లేదా రేపు ఉదయం మూడు రాష్ట్రాలకు కొత్త పిసిసి అధ్యక్షుల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పేరు ఖరారు అయినట్లు సమాచారం. అలాగే పశ్చిమ బెంగాల్ పిసిసి చీఫ్‌గా దీపాదాస్ మున్సీ, కేరళ పిసిసి అధ్యక్షుడుగా కెసి. వేణుగోపాల్ పేరు ఖరారయినట్లు సమాచారం.

### జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మృదుల

**ఉన్నత విద్యాసంస్థల కోటాలో ఎంపిక**

**హైదరాబాద్, ఆగస్టు 31 :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని అందజేసే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు తెలంగాణకు చెందిన డాక్టర్ నందవరం మృదుల ఎంపికయ్యారు. బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మృదులను కేంద్ర విద్యాశాఖ ఎంపికచేసింది. ఉన్నత విద్యాసంస్థలు, పాలిటెక్నిక్ కాలేజీల నుంచి జాతీయంగా 16 మందిని ఎంపికచేయగా, తెలంగాణ నుంచి మృదుల ఎంపికయ్యారు. 5న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో రాష్ట్రపతి చేతులమీదుగా ఆమె అవార్డు అందుకోనున్నారు.

### దళిత ఎమ్మెల్యేకి అవమానం

**నల్లగొండ:** నకిరేకల్ దళిత ఎమ్మెల్యే వేముల వీరేశంకు అవమానం జరిగింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో ఎమ్మెల్యే వీరేశాన్ని పోలీసులు గుర్తుపట్టలేదు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికేందుకు పోలీసులు వీరేశాన్ని లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో వేముల వీరేశం అలిగి వెళ్లిపోయారు. అక్కడి నుంచి తిరిగి వెళ్లిపోతుండగా అక్కడే ఉన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బుజ్జగించి వెనక్కి రమ్మని అడిగారు. కానీ తీవ్ర అసహనంతో అక్కడ నుంచి వీరేశం వెళ్లిపోయారు. పోలీసులకు కామన్ సెన్స్ ఉండదా అంటూ ఎంఎల్ఏ ఎవరు కాదా? అనేది తెల్వదా అంటూ మండిపడ్డారు.మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెలికాప్టర్‌లో భువనగిరికి చేరుకున్నారు. వారికి స్వాగతం పలికేందుకు ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హెలిపాడ్ వద్దకు వేర్వేరుగా వెళుతుండగా, మెటల్ డిటెక్టర్ పాయింట్ వద్ద గుర్తించని పోలీసు అధికారులు వారిని అడ్డుకున్నారు. మంత్రులు భువనగిరి పర్యటనలో భాగంగా వారికి స్వాగతం పలికేందుకు వచ్చిన ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని పోలీసులు వేర్వేరుగా అడ్డుకున్నట్టు సమాచారం.

### పలువురు ఐఏఎస్‌ల బదిలీ, అదనపు బాధ్యతలు

హైదరాబాద్: తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ డైరెక్టర్‌గా కే సురేంద్ర మోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పింది. భూసేకరణ, పునరావాస కమిషనర్‌గా టీ వినయ్ కృష్ణారెడ్డికి అదనపు బాధ్యతలు ఇచ్చింది. మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయేషా మస్రత్ ఖానంను బదిలీ చేసింది. ఆమెను సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మైనారిటీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా తఫ్సీర్ ఇక్బాల్, మైనారిటీ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా షేక్ యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు ఇచ్చింది. మైనారిటీ ఆర్థిక సంస్థ ఎండీగా నిర్మలా కాంతి వెస్లీకి అదనపు బాధ్యతలు ఇవ్వగా.. వక్ఫ్ బోర్డ్ సీఈవోగా మహ్మద్ అసదుల్లా నియామకమయ్యారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఎండీగా జీ మల్సూర్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పీ శ్రీజను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### రేవంత్ టార్గెట్ ?

రేవంత్ దిగినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలపడుతుంది. 2023 ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ స్థానాలు దక్కించుకుంది. ఎనిమిది అసెంబ్లీ స్థానాలను గెలుచుకుని సత్తా చాటింది. పార్లమెంటు ఎన్నికల్లోనూ ఊహించని విధంగా ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాల్లో కాషాయ జెండా ఎగిరింది. 2019 ఎన్నికలలో కేవలం నాలుగు స్థానాలకే పరిమితమయిన బీజేపీ దానికి రెట్టింపు స్థానాలను సాధించగలిగింది. తెలంగాణలో బీజేపీ బలపడటానికి గల కారణాలు అనేకం ఉన్నాయి. ఇన్నాళ్లూ బీఆర్ఎస్ పార్టీ ఒవైసీ పార్టీతో అంటకాగింది. దాని ఫలితంగా హిందుత్వ వాదులు ఎక్కువ మంది బీజేపీ పట్ల ఆకర్షితులయ్యారు. ముఖ్యంగా మహబూబ్ నగర్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, మెదక్ వంటి జిల్లాల్లో కమలం పార్టీ బలపడుతుంది. ఈ లెక్కన చూస్తే కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కన్నా బీజేపీ ప్రధాన శత్రువు అయి కూర్చునే ప్రమాదముందని రేవంత్ రెడ్డి అంచనా వేస్తున్నారు. ఇప్పుడు కొన్ని జిల్లాలకే పరిమితమయిన బీజేపీ రాష్ట్రమంతటా విస్తరించగలిగిందంటే కేవలం ఒవైసీ కారణంగానేనని అన్న అనుమానం రేవంత్ లో బలంగా పడింది.. అందుకే ఒవైసీ కుటుంబాన్ని హైడ్రా పేరిట టార్గెట్ చేయగలిగితే బీజేపీ ఓట్లలో కొంత వరకైనా కాంగ్రెస్ కు షిఫ్ట్ అయ్యే అవకాశాలున్నాయన్న అంచనాలు రేవంత్ రెడ్డి వేస్తున్నారు. మరోసారి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బతీయాలన్న లక్ష్యంతోనే ఆయన ఒవైసీ విద్యాసంస్థలు, ఆసుపత్రి వంటి వాటిపై బుల్‌డోజర్లు పంపాలని నిర్ణయించినట్లు పొలిటికల్ క్యారిడార్ లో వినిపిస్తున్న మాట. ఎటూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తోనే తనకు పోటీ ఉంటుంది. కానీ బీజేపీ అధికార పార్టీ ఓట్లు చీల్చకుండా ఇలాంటి వ్యూహాలకు రేవంత్ దిగారన్నది సీనియర్ నేతలు చెబుతున్న మాట. మరి ఏం జరుగుతుందన్నది కాలమేచెప్పాల్సి ఉంటుంది

# గగన్ పహాడ్‌లో 'హైడ్రా' కొరడా

చక్రపురి కాలనీల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను గుర్తించనున్నారు. ఈ క్రమంలో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొన్న కన్వెన్షన్, నిన్న రాంనగర్, నేడు గగన్ పహాడ్.. ఇలా నగరంలో చెరువుల కబ్జాలు, ఎఫ్‌టీఎల్ పరిధుల్లో అక్రమ కట్టడాలపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతోంది. పలువురు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులకు సంబంధించి అక్రమ నిర్మాణాలకు హైడ్రా అధికారులు నోటీసులిచ్చి అనంతరం చర్యలు చేపడుతున్నారు. అక్రమ కట్టడాలపై స్థానికుల ఫిర్యాదుపైనా వెంటనే స్పందిస్తున్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను 'హైడ్రా' అధికారులు శుక్రవారం కూల్చేశారు. కమిషనర్ రంగనాథ్ 2 రోజుల క్రితం వీటిని పరిశీలించగా.. ఆయన ఆదేశాలతో వచ్చిన నివేదిక మేరకు చర్యలు చేపట్టారు. నగరంలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా కూల్చేస్తోంది. నెల రోజుల వ్యవధిలోనే 18 నిర్మాణాలను కూల్చి 43 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, కొన్ని చోట్ల తమకు నోటీసులు ఇవ్వకుండానే అధికారులు భవనాలు కూల్చేస్తున్నారని అక్కడి స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అనుమతులు తీసుకునే భవనాన్ని నిర్మించామని అయినా నోటీసులు ఇచ్చి కూల్చేస్తున్నారని పేర్కొంటున్నారు. మరోవైపు, చెరువులు, కుంటలు, బఫర్ జోన్ పరిధుల్లో నిర్మాణాలకు అనుమతిచ్చిన అధికారులపైనా హైడ్రా చర్యలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు సైబరాబాద్ సీపీకి 'హైడ్రా' సిఫార్సు చేసింది.

### ప్రభుత్వం ఉన్నట్టా.. లేనట్టా?

అని సిఎం తీరుపై మండిపడ్డారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి చేతిలోనే ఉందని, ముఖ్యమంత్రి చేతిలోనే విద్యాశాఖ ఉండి ఈ పరిస్థితి ఏర్పడిందంటే ముఖ్యమంత్రి ఫెయిల్యూర్‌గా పరిగణించాల్సి వస్తుందని అన్నారు. విద్యార్దులు వి షాహారం తిని, ఎలుకలు కరిచి హాస్పిటళ్ల పాలవుతున్నారని, పాములు కరిచి చనిపోతున్నారని అన్నారు. కెసిఆర్ హయాం లో తెలంగాణ గురుకులాలు అంటేనే దేశానికి ఆదర్శంగా ఉండేవని, చదివితే గురుకులా ల్లో చదవాలని తల్లిదండ్రులు అనుకునేవారని అన్నారు. కానీ ఈ రోజు పిల్లలను చూ సిన తల్లిదండ్రులు కళ్ళలో నీళ్ళు పెట్టుకుంటున్నారని అన్నారు. స్కూల్ క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడిన సందర్భంగా గత కొంతకాలంగా హాస్టల్ వార్డెన్ సరిత, అధ్యాపకులు భారతి, సరిత, అప ర్ణ, ప్రశాంతి, పద్మావతి, జకియా బేగం త మను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వి ద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. అ న్నంలో పురుగులు వచ్చాయని చెబితే తీసే సి తినాలని ఆర్డర్ చేశారని వాపోయారు. ఉపాధ్యాయుల ఇబ్బందులు తాళలేక వి ద్యార్థినులు రోడ్డుకి బైఠాయించి నిరసన తెలియజేశారని అన్నారు. పాఠశాల పరిస ర ప్రాంతాలు విద్యార్థుల క్లాస్ రూములతో పాటు వంటశాలలో తిరిగి పరిశీలించి అన్నం ఎలా ఉందో పరిశీలించారు. అనంతరం క్లాస్ రూమ్‌లో విద్యార్థులను కలిసి వారి సమస్యల పైన అడగగా విద్యార్థులు తీవ్ర ఆందోళనతో చెందుతూ స్కూల్లో సరైన ఆహారం అందించడం లేదని అన్నంలో సాంబారులో పురుగులు వస్తున్నాయని,గు డ్లు కూడా సరిగా పెట్టడం లేదని, అన్నం లో, కూరలలో పురుగులు వస్తున్నాయని అడిగితే వాటిని తీసేసి తినమంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని విద్యార్థినులు వాపోయారు. స్కూల్లో ఇప్పటివర కు ఒకటి డ్రెస్ ఇచ్చారని అన్నారు.తమ త ల్లిదండ్రులను కూడా కులం పేరుతో దూషిస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్స రం వరకు బాగానే ఉన్న గురుకులాలు ఇ ప్పుడు ఎందుకు ఇలా మారాయని విద్యార్దుల తల్లిదండ్రుల అంటున్నారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ను తిడుతున్నారంటే ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేస్తునట్లు కనిపిస్తుందని చెప్పారు. గురుకులంలో విద్యార్థులకు సరై న వసతులు లేవని అసెంబ్లీలో చెప్పినా ఇ ప్పటికీ ప్రభుత్వం గురుకులాలను సందర్శించలేదని తెలిపారు. అన్నెం పుణ్యం ఎ రుగని పిల్లలు రోడ్డుపైకొస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చి గురుకులాల్లో చదివేది పేద విద్యార్థులు సమస్యపై స్పందించాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, దిద్యాల శ్రీనివాస్, పెద్దగండు పవిత్ర సాగర్, బుర్కుంట సతీష్, చక్రధర్ రెడ్డి, శం కర్ రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, ఉద్యమకారు లు మోహన్ రావు, రాజేందర్, గుంటి చర ణ్, గౌస్ పాషా, వీరేష్, శ్రీనివాస్ ఉన్నారు.

### వర్ష బీభత్సం

హైదరాబాద్, ఆగస్టు 31 అరేబియా సముద్రంలో అస్నా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో రాగల రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శుక్రవారం వరకు ఉన్న తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని దీంతో రాష్ట్రానికి రెడ్ అలర్ట్ ప్రకటించినట్టు వాతావరణ శాఖ సంచాలకులు నాగరత్న శనివారం తెలిపారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ, హనుమకొండ, వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని నాగరత్న తెలిపారు. ఈ జిల్లాలకు రెడ్ అలెర్జ్ జారీ చేశామని, సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ సిబ్బంది ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. భారీ వర్ష సూచన ఉన్న కారణంగా ప్రజలు అవసరమైతెనే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు. ఇప్పటికే కురిసిన భారీ వర్షాలతో ఇండ్లలోకి నీరు చేరింది. రహదారులు చెరువులను తలపించాయి. కరీంనగర్‌లో శనివారం కురిసిన భారీ వర్షానికి 150 సంవత్సరాల పురాతన పాండురంగ దేవాలయం పైకప్పు కూలిపోయింది. శిథిలావస్థకు చేరిన ఈ ఆలయం స్లాబ్ పైకప్పు, గోడలు విరిగి పడ్డాయి. డిప్యూటి మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్ ఆలయాన్ని పరిశీలించి, శిథిలాలను వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. నల్లగొండలోని పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్‌లోకి వర్షపు నీరు చేరి రోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్రిపురారం మండలం బాబుసాయిపేట వద్ద కొత్త వంతెన నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన వరద తాకిడికి కొట్టుకుపోయింది. భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే ఓసీ-2, 3 గనుల్లో వరద నీరు చేరి బురదయమై బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణి సంస్థకు దాదాపు రూ. కోటి మేర నష్టం వాటిల్లినట్లు సింగరేణి అధికారులు తెలిపారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపురం గ్రామంలో బర్లను మేపేందుకు వెళ్లిన పుట్ట రమేశ్ కుమారుడు మహేశ్ (18)పై శనివారం పిడిగుపడి మృతి చెందాడు. నిజామాబాద్ జిల్లా నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన గైని స్వాతి (18) తన చిన్నాన్న ఇంటికి వెళ్లింది. అప్పటికే పిడుగుపడి విద్యుత్ వైర్ తెగడంతో ఆ ఇల్లంతా కరెంట్ సరఫరా అయి స్వాతి డోర్ తీస్తుండగా, షాక్ తగిలి మృతి చెందింది. బొప్పాస్‌పల్లిలో పిడుగుపడి గాయపడిన చవాన్ చిమ్యా నాయక్ (65)ను బాన్సువాడ దవాఖానకు తరలించారు. వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో ఇంటిపైకప్పు కూలడంతో వడ్డె చంద్రయ్య (65) మృతి చెందాడు.సూర్యాపేట జిల్లా లక్కవరం రోడ్డు బీ 29.88 చిల్కూరు బీ 28.53మట్టపల్లి బీ 26.70, ములుగు జిల్లాతాడ్వాయి బీ 23.08, మహబూబాబాద్ ఇనుగుర్తి బీ 21.50, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 21.33 ,మధిర (ఏఆర్ఎస్) 20.25 సూర్యాపేట జిల్లా తొగర్రాయి బీ 19.03 రఘునాథపాలెం 18.98 ఖమ్మం జిల్లా మధిర 18.95

అక్షర విజేత

# శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవాలు జరుపుకోవాలి

**గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న**

**ఆర్గనైజేషన్ సభ్యులు పాటించవలసిన జాగ్రత్తలు**

**గజ్వేల్ ఇన్స్పెక్టర్ బి. సైదా**

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ శనివారం పి ఎన్ ఆర్ గార్డెన్, లో ఏర్పాటుచేసిన సమావేశంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు పాటించవలసిన జాగ్రత్తలు నిబంధనలను గురించి తెలియజేశారు .ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ సైదా మాట్లాడుతూ గణేష్ మండపాలు పెట్టేవారు హెచ్టీటీపీస్ :// డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ . టీఎస్ పోలీస్ .గవర్నమెంట్ .ఇన్ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు.తప్పనిసరిగా అప్లై చేసుకోగలరు. వినాయకుడి మండపాలు ఏర్పాటు చేస్తున్నవాళ్లు, గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మీరు పెట్టే గణపతి సైజు తప్పనిసరిగా మాకు తెలియజేయాలని అనుమతి తీసుకోవాలని అన్నారు. ఆలేగే 2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పూర్తి వివరాల కోసం 8712667460/8712667331 కు కాల్ చేసి సమాచారం తెలుసుకోగలరు.విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. తీసుకొని కలెక్షన్ తీసుకోగలరు మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి. డీజే లకు అనుమతి లేదు కాబట్టి ఎవరు డీజేలు పెట్టకూడదు రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి.ఫైర్ సేఫ్టీ లాంటి కూడా తప్పక పాటించాలని.ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి.. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచిస్తున్నారు.



# డప్పు కళాకారులకు అండగా కాంగ్రెస్ పార్టీ

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి సహకారంతో**

**అక్షరవిజేత,చారకొండ:**జూపల్లి గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ, మాజీ కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్,కళాకారులు అరె కంటి బాలస్వామి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి,జూపల్లి అంబేద్కర్ యువజన సంఘం,సత్య హరిచంద్ర ఫౌండేషన్ తరపున వారి జ్ఞాపకార్థం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కాయతి ఆశాదీప్ రెడ్డి.సత్య హరిచంద్ర పౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు 20 డబ్బుల ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కళాకారులకు అండగా ఉంటూ,కళాకారుల అభ్యున్నతి కొరకు పాటుపడుతుందని అన్నారు.



# గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన డాక్టర్ చాంద్ పాషా

**అక్షర విజేత, ఆర్మూర్ :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఎన్నారై, సెల్ కన్వీనర్, టిపిసిసి రాష్ట్ర కమిటీ సభ్యులు, గల్ఫ్ సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చాంద్ పాషా నకిలీ ఏజెంట్ల వల్ల మోసపోయి చిక్కుకున్న, మృతి చెందిన గల్ఫ్ బాధితుల పట్ల ఆయన రచించిన గల్ఫ్ గాయం, గల్ఫ్ బాధితుల ఇంకెన్నాళ్లు, ఇమిగ్రేషన్ 1983 చట్టంపై జగిత్యాల జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో చాంద్ పాషా సేవలను కొనియాడారు. భారతదేశానికి చెందిన వివిధ రాష్ట్రాలలో నకిలీ ఏజెంట్ల వల్ల బతుకు కోసం ఇతర దేశాలకు వెళ్లి మోసపోయి, అక్కడే చిక్కుకున్న, అక్కడి జైలులలో మగుతున్న, గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వారి బాధితుల కుటుంబాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై సెల్, విదేశాంగ శాఖ కార్యదర్శి ద్వారా మోసపోయిన బాధితుల కంపెనీ యజమానులకు అక్కడి విదేశాంగ రాయబారి కార్యాలయాలకు ఇక్కడ భారత రాయబారి కార్యాలయాల అధికారుల సహకారంతో మృతి చెందిన గల్ఫ్ బాధితులను, జైలులలో చిక్కుకున్న ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలలో మోసపోయిన వారిని వేలాది మందిని భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలో తమ గ్రామాలకు బాధితులు వచ్చేలా కృషి చేశారు. మృతి చెందిన 700 కుటుంబాల మృతదేహాలను స్వదేశానికి, స్వగ్రామానికి వచ్చేలా బ్రూస్ దీంతో గల్ఫ్ మోసాలపై 25 ఏళ్లుగా ఉద్యమం చేస్తూ ప్రభుత్వాల ఎన్నారై ఇలా దృష్టికి తీసుకవెళ్తూ 25 ఏళ్లుగా కృషి దీంతో ఆయనకు ఎన్నో పురస్కారాలు అవార్డులు సైతం అందించడం ఆయన రచించిన గల్ఫ్ బాధితుల గల్ఫ్ గాయం, గల్ఫ్ బాధితుల కన్నీళ్లు ఇంకెన్నాళు ,, ఇమ్మిగ్రేషన్ 1983 చట్టంపై పుస్తకాలను రచించి గ్రామాలలో నిర్వహిస్తూ సేవలు చేశారు. దీంతో జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఇమిగ్రేషన్ హైదరాబాద్, మినిస్ట్రీ ఆఫ్ ఎస్టర్మల్ ఎక్స్టర్నల్ ఏఫైర్, అవగాహన సదస్సులో జిల్లా పోలీసులకు, కలెక్టర్లకు తాను రచించిన పుస్తకాల ద్వారా అవగాహన సదస్సులో వివరించారు. దీంతో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, హైదరాబాద్ ఇమిగ్రేషన్ అధికారులు సైతం అవగాహన సదస్సులో పాల్గొని, డాక్టర్ చాంద్ పాషా రచించిన, గల్ఫ్ బాధితుల పుస్తకాలపై స్పందించి, అన్ని జిల్లాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇమిగ్రేషన్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ 25 ఏళ్లుగా గల్ఫ్ బాధితులకు చేస్తున్న సేవలను, గల్ఫ్ బాధితుల మోసాలపై, ఇమిగ్రేషన్ పై ప్రజలను చైతన్యం పట్ల కృషి చేసిన డాక్టర్ చాంద్ పాష కు, అవార్డులు, మెమొంటోళ్లు, జిల్లా, రాష్ట్ర అధికారులు అందించి సన్మానించి, డాక్టర్ చాంద్ పాషా చేస్తున్న గల్ఫ్ బాధితులపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రజలను ఇమ్మిగ్రేషన్ పట్ల, నకిలీ ఏజెండ్ల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించి మోసాలను అరికడతామని అక్కడి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇమిగ్రేషన్ కల్ రాష్ట్ర అధికారులు స్పందించి, తమ అధికారులను మరింత అండగా ఉండి డాక్టర్ చాంద్ పాషా చేసే సేవలకు మద్దతునిస్తామని పోలీస్, కలెక్టర్, రాష్ట్ర ఇమిగ్రేషన్, అధికారులు హామీనిచ్చారు. ఈ విషయమై డాక్టర్ చాంద్ పాషా, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అన్ని రాష్ట్రాలలో, కేంద్రాలలో గల రాయబార కార్యాలయంలో అధికారులకు, ఎన్నారై అధికారులకు, తాను రచించిన పుస్తకాలను అందించి, దేశవ్యాప్తంగా ఎన్నారై సెల్ ఏర్పాటు చేసి బాధితులు మోసపోకుండా కృషి చేస్తానని, డాక్టర్ చాంద్ పాషా వెల్లడించారు.



# ఏర్గట్లలో వైద్య పరీక్షలు

అక్షర విజేత, ఏర్గట్ల : ఎర్గట్ల మండలంలోని ఏర్గట్ల, తాళ్ళరాంపూర్ గ్రామాలలో డాక్టర్ ప్రసన్న ప్రియ ఆదేశాల మేరకు ఇంటింటికి మలేరియా పరిక్షలు చేయడం జరిగింది. పరీక్షలు చేసివారికి 590 మంది నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది. ఏర్గట్ల జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో ఆర్.బి.ఎస్.కే రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కర్యక్రమంలో కంటీ పరిక్షలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వర్, ఏ.ఎన్.ఎంలు శ్యామల, కల్పన, వైద్య సిబ్బంది భారతి, పండరి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




# రెండు గంటలపాటు భారీ వర్షం



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండలో తెల్లవారుజాము నుంచి వర్షం చినుకులు కురుస్తూనే మధ్యాహ్నం రెండు గంటల పాటు భారీ వర్షం కురిసినది. ఈ వర్షానికి 20 వార్డులోని లోని నానాలు, కాలువలు పొంగి పొర్లాయి. చిన్నపాటి వర్షానికి వీధులు నిండిపోతాయి. హఠాత్తుగా కురిసిన వర్షానికి నీరు ఇండల్లోకి వచ్చినాయి. వీధులలో మోకాళ్ళలోతు నీరు వచ్చింది. గత 20 సంవత్సరాలుగా ఎప్పుడు వర్షం వచ్చినా కూడా నీరు ఎప్పుడూ కూడా ఇదేవిధంగా రావడం జరుగుతుంది. అధికారులకు మరియు మునిసిపల్ కౌన్సిలర్ లకు ఎన్నిసార్లు చెప్పడం జరిగినది. ఫోటోలు, వీడియోలు పంపడం కూడా జరిగినది. అయినా కూడా పట్టించుకోవడం లేదు. తక్షణమే ఈ విషయంపై అధికారులు మాకు న్యాయం చేయగలరని కోరుతున్నాము.

# 15క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లికి చెందిన జగదీష్ గౌడ్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు డిటి. హనుమంతు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జగదీష్ గౌడ్ విచారించగా దేవరకొండ షాప్ నెంబర్ 12 ఊరుకొండ సత్యనారాయణ రేషన్ డీలర్ ద్వారా బియ్యం సేకరించి బ్లాక్ మార్కెట్ తరలిస్తున్నట్టు తెలుపాడు. ఇరువురిపై పోలీస్ కేసు నమోదు చేసి షాప్ సీజ్ చేసినట్లు తెలిపారు.

# తడిసిన కరెంటు స్తంభాలు తీగలను తాకొద్దు

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏడీఈ సైదులు శనివారం తెలిపారు. తడిసిన విద్యుత్ స్తంభాలను, కరెంట్ తీగలకు తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దని, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో తాకరాదని పలు సూచనలు చేశారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు మరిన్ని జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## దేవరకొండ బాధిత కుటుంబానికి చేయూత...




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ మండలం ఇదంపల్లికి చెందిన మహబూబ్ అలీ ఫరీదా కుమారుడు సలీంకి కాళ్లు చేతులు వంకర పోవడంతో 20 ఏళ్లుగా తల్లి సపర్యలు చేస్తూ పోషిస్తుంది. విషయం తెలుసుకున్న ఎన్హెచ్ఆర్సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా శనివారం సలీం కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను అందించారు. బిక్షమయ్య, అంజన్, జుని, దయ, అలీముద్దీన్, ఆల్తాఫ్, ఆరిఫ్, యాదమ్మ, శ్రీను, బొజ్జ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కుటుంబ నిర్ధారణ సర్వే

**అక్షరవిజేత,చారకొండ:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు



చారకొండ మండలంలో కొనసాగుతున్న రైతు రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే.శనివారం గోకారం రైతువేదిక భవనంలో కొనసాగుతున్న రైతు నిర్ధారణ సర్వే.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని తనుజ రాజ్ మాట్లాడుతూ మండలంలోని రైతులు రేషన్ కార్డు లేక, ఒకే కుటుంబం లో రేషన్ కార్డు ఉండి ఋరీణమాఫీ కాకపోతే కొనసాగుతున్న రైతు కుటుంబ నిర్ధారణ సర్వేకు పట్టా పాసు పుస్తకం జిరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్,రైతు ఋరీణమాఫీ దరఖాస్తు ఫారం తీసుకొని సంబంధిత క్లస్టర్లకు నిర్నిత సమయంలో హాజరుకావాలని అన్నారు.గోకారం క్లస్టర్ లో69, మండలంలో మొత్తం110 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో ఏఈఓ లు,రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి

**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండలంలోని కూద్వాన్ పూర్ గ్రామంలో యూత్ సభ్యులతో నందిపేట ఎస్సై హరిబాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి మండపాల కొరకు ముందుగానే ధరఖాస్తు చెసుకోవాలని, శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. మండపాల దగ్గరికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకొని మండపాల వద్ద ఎలాంటి గొడవలు, ఇల్లీగల్ ఆక్టివిటీస్ కానీ జరగకుండా చూసుకోవాలన్నారు. మండపల వద్ద ఎలాంటి దుశ్చర్యలకు పాటుపడిన లేకపోతే గొడవలు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోబడతాయని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్, యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.




# ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ సమీనా సయ్యద్ పర్వీన్

**అక్షర విజేత, ఆర్మూర్ :** దేశం, వివిధ రాష్ట్రల్లో ఉన్న కవులు, రచయితలు, గల్ఫ్ బాధితులు, సంఘ సేవకులకు సేవలు అందించినందున ఆయా రాష్ట్రల్లో డాక్టరేట్, అవార్డులు, సన్మానలు, సత్కారాలు చేసారని కరీంనగర్ జిల్లా కు చెందిన డాక్టర్ సమీనా సయ్యద్ పర్వీన్ శనివారం ఆర్మూర్ లో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ, తన తాత, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, కవయిత్రిగా, రచయితగా, పర్యావరణ పరిరక్షణకు, నిరుపేద విద్యార్థినిలకు, ఆర్థిక సాయం అందిస్తూ ఉన్నత స్థాయి విద్యలో రాణించేలా డాక్టర్ సమీనా సయ్యద్ పర్వీన్ చేసిన సేవలకు, దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న కవులు, రచయితలు, గల్ బాధితుల సేవచేసే సంఘ నాయకులతో, తనవంతు సేవలు అందించడం జరిగిందన్నారు. అందరి సహకారం వల్ల ఇప్పటివరకు 1500 ఉత్తమ అవార్డులు, మెమొంటోలు, సన్మానాలు అందుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. దీంతో మరింత కవుల, రచయితల, గల్ బాధితుల సంఘ నాయకులతో, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో తనవంతు సేవలు అందిస్తూ కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంద్రధనస్సు జీవిత చరిత్రను రచించి, తాను చేసిన సేవలను గుర్తించి అవార్డులు, సన్మానాలు, పురస్కారాలకు సహకరించిన వారందరికి తన అవార్డులను అంకితం చేస్తున్నట్లు తెలిపారు.



# విధులలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**విధులలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త అన్నారు. శనివారం జిల్లాలోని తిర్యాణి మండలంలో గల 10 గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలలో రిజిస్టర్లు తరగతి గదులు, వంటశాలలు పారిశుద్ధ్య నిర్వహణ పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల తప్పనిసరిగా సమయపాలన పాటించాలని లేనట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాడిగూడ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఆలస్యంగా పాఠశాలకు రావడం రాజగూడ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల మూసి ఉంచడంపై ఎస్. సి. ఆర్. పి., ఎ. సి. ఎం. ఓ. లపై ఆగ్రహం వ్యక్తం చేశారు పాఠశాలల నిర్వహణపై నిత్యం పర్యవేక్షించాల్సిన ఎస్. సి. ఆర్. పి. కె. కైలాస్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు బింజిగూడ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విధులలో సమయపాలన పాటించకపోవడం, మధ్యాహ్న భోజనం అందించకపోవడం హాజరు పట్టిక నిర్వహణ సరిగా లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు పాఠశాలలో సౌకర్యాల నిర్వహణ ఉపాధ్యాయుల హాజరు ఇతర పాఠశాల సంబంధిత అంశాలలో అలసత్వం వహించిన పంగిడి మాదర స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన విద్యను అందించేందుకు విశేష కృషి చేస్తుందని ఈ క్రమంలో ఉపాధ్యాయులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేయాలని తెలిపారు విధులలో అలసత్వం నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎ. సి. ఎం. ఓ. ఉద్ధవ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాదులపై చర్యలు చేపట్టిన వైద్యులు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని చౌట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ సుప్రియ, చౌట్ పల్లి ఆరోగ్య ఉపకేంద్రం సూపర్వైజర్ విజయలక్ష్మి, మోర్తాడ్ ఏఎన్ఎం, చౌట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో శనివారం వడ్డేట్, చౌట్ పల్లి, గ్రామాలను సందర్శించి వీధి వీధిలో తిరుగుతూ పారిశుద్ధం, పరిశుభ్రత, ప్రతి కుటుంబ ఇంటి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. నీటి తొట్టెలలో ఉన్న నీటిని పరిశీలించి, నీటి తోట్టెలలో, కుండిలలో నీటి నిలువ ఉంచుకోవద్దని, దీంతో పురుగులు పెరిగి ప్రజలు విష జ్వరాలకు గురవుతారని వారు అన్నారు. నీటి తోట్టేలలో గాని, కుండీలలో గాని ప్రతిరోజు ఆయా ఇంటి మహిళలు, కుటుంబ సభ్యులు పరిశుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రతిరోజు కుళాయిల ద్వారా వచ్చే ఫ్రెష్ నీటిని పట్టుకోవాలని ఆయా గ్రామాల మహిళలకు, కుటుంబ సభ్యులకు వివరించారు. గ్రామాలలోని చౌట్ పల్లి, వడ్డేట్, గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులకు, జి.పి సిబ్బందిలకు, వైద్యులు, వైద్య సిబ్బంది సూచించారు. గ్రామాలలో డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా, విష జ్వరాలు రావడానికి, ఇంటి ముందు, అక్కడక్కడ వీధులలో మురికి నీరు ఉండడంవల్ల, దోమలు, ఇతర కీటకాల వల్ల ప్రజలు వైరల్




ఫీవర్ జ్వరాలకు గురవుతున్నారని వారు గ్రామస్తులకు, జిపి సిబ్బందికి సూచించారు. వైద్యులు, వైద్య సిబ్బంది వైరల్ ఫీవర్ జ్వరాలు రాకుండా ఉండేందుకు ఆయా గ్రామాలలో పర్యటించిన నేపథ్యంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరల్ ఫీవర్ పై ఆయా గ్రామాలలో విచ్చేసిన వైద్య సిబ్బందికి, వైద్యులకు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వడ్డేట్ గ్రామ మాజీ సర్పంచ్ నాగం పోషన్న, ఆయా గ్రామాల కార్యదర్శులు, కారోబార్లు, జి.పి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సావెల్ సొసైటీ కుంభకోణంపై విచారణ

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని సావెల్ గ్రామంలో గల సొసైటీలో జరిగిన భారీ కుంభకోణంపై జిల్లా నోడల్ అధికారి సుమన్ శనివారం సొసైటీని సందర్శించి విచారణ చేపట్టారు. సొసైటీలో గత ప్రభుత్వ హయాంలో సొసైటీ పాలకులు సుమారు 70 లక్షల పైగా కుంభకోణం జరిగినట్లు నోడల్ జిల్లా అధికారి సుమన్ తెలిపారు. జిల్లా నోడల్ అధికారి సుమన్ విచారణ కుంభకోణంపై చేపట్టడంతో ఈ సొసైటీలో 70 లక్షల సస్పెన్స్ ఖాతా ఉందని, ఆన్ లైన్ వ్యవస్థ లేదని, కుంభకోణం జరిగిన సొసైటీలో తాను విధులు నిర్వర్తించలేనని కార్యదర్శి రంజిత్ పేర్కొనడం జరిగిందని అన్నారు. సావెల్ సొసైటీలో ప్రస్తుతం కొద్దిరోజులు నుండి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రంజిత్ విచారణ చేపట్టిన జిల్లా నోడల్ అధికారి సుమన్ దృష్టికి కార్యదర్శి రంజిత్ తీసుకువెళ్లారు. కార్యదర్శి రంజిత్ పరిస్థితిని అర్థం చేసుకున్న విచారణ అధికారి కార్యదర్శి రంజిత్ పడుతున్న ఇబ్బందులను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కార్యదర్శికి న్యాయం చేస్తానని తెలిపారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# బాట లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రతాప్ రెడ్డి

**ఘనంగా లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణం**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలోని పురాతన దేవాలయం బాట నరసింహస్వామి ఆలయంలో ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డికి పురోహితులు ఉపేందర్ ఆధ్వర్యంలో స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సన్మానించారు. అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బాట నరసింహస్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని పురాతన ఆలయం బాట నరసింహస్వామి ఆలయం ఎంతో మహిమాన్వితం కలదని స్వామివారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు, తాజా మాజీ ఉపసర్పంచ్ మహేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విష జ్వరాలను నివారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి

**వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న ధర్నా**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి**



**అక్షరవిజేత,చారకొండ:** జిల్లాలో ప్రజలకు విష జ్వరాలు మలేరియా, టైఫాయిడ్,డెంగి వచ్చి గ్రామాలలో సామాన్య ప్రజలు మంచాన పడి అల్లాడుతున్న పాలక ప్రభుత్వం సరైన వైద్యం అందించక పోయిందనిసామాన్య ప్రజల గురించి పట్టించుకోవడంలేదని జిల్లా వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి శనివారం మండల కేంద్రంలోపత్రిక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2 న నాగర్ కర్నూలు జిల్లా డి ఎం హెచ్ కార్యాలయంలో జరిగే ధర్నాకు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ప్రకటనలో తెలుపుతూ ప్రభుత్వ ఆసుపత్రులలోసరైన వైద్యం అందక మందులు అందుబాటులో లేక ప్రజలంతా ప్రైవేట్ దవఖానాలకు క్యూలు కడుతున్నారు.విష జ్వరాలతో బాధపడుతున్న పేషెంట్లు ప్రైవేటు దావకానలకు వెళ్లడం వలన టెస్టుల పేరుతో డెంగీ మలేరియా టైఫాయిడ్ తదితర కారణాలతో సామాన్య ప్రజల వద్ద వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజ వైద్యంపై నిర్లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం వైద్యంపై నిర్లక్ష్యం చేస్తూ గ్రామాలలో విష జ్వరాలతో బాధపడుతున్న సామాన్య ప్రజలకు వైద్యం అందించలేక మందులు అందుబాటులో లేక ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది తప్ప పట్టించుకునే పరిస్థితి లేదు.ప్రభుత్వం సామాన్య ప్రజలకుమెరుగైన వైద్యం అందించాలి,ప్రభుత్వ దవకానాలో మందుల కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని,మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ టీం ను ఏర్పాటు చేయాలని, గిరిజన తండాలలో,బస్సు సౌకర్యం లేని మారుమూల గ్రామాలలో,గ్రామపంచాయతీ వార్డులలో విష జ్వరాల నివారణకై మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని,ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.మండల కేంద్రంలో ఉన్న ఆస్పత్రులలో టెస్టులను చేసి తగిన మందులు ఇవ్వాలని అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేసి ఆపరేషన్లు చేసే విధంగా ప్రభుత్వం కృషిచేసి మెరుగైన వైద్యం అందజేయాలని కోరుతూ సెప్టెంబర్ 2 ధర్నాలో మండల ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పత్రిక ప్రకటనలో కోరారు.

# ప్రభాకర్ మృతికి నివాళులర్పించిన కటుకూరి

**పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కటుకూరి శేఖర్ బాబు**

**అక్షర విజేత పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీ స్థిర నివాసి లంజపల్లి ప్రభాకర్. గత కొంతకాలంగా డయాలసిస్ చేయించు కొనుచుప్రభాకర్ మరణించినారని వార్త తెలిసిన వెంటనే.పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు. ప్రభాకర్ పార్థివ దేహానికి పూల దండ వేసి నివాళులు అర్పించి. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి చేయపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభాకర్ పాల్వంచ బస్ స్టాండ్ సెంటర్ లో అటోను నడుపుతూ వారి కుటుంబాన్ని పోషించు కొనుచున్నాడు. కుటుంబ యజమాని మరణించిన క్రమములో వారి కుటుంబ సభ్యుల జీవన పరిస్థితి బాధాకరం కావున దయచేసి ప్రభాకర్ సతీమణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు ముందు ముందు విడుదల చేయబోయే సంక్షేమ పథకాలు ఎస్సీ – కార్పోరేషన్ లోన్ గాని లేదా అంబేద్కర్ అభయహస్తం పథకము గాని ఇంక ఏమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రభాకర్ సతీమణికి తప్పక మంజూరు చేయలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన కటుకూరి ,వారి కుటుంబ సభ్యులకు. ఆదేవుడు



మనో ధైర్యన్ని ప్రసాదించాలని అదేవున్ని కొరినరు, ప్రభాకర్ అఖాల మరణం బాధకరం వారి కుటుంబానికి తీరని లోటు , ఇటీవలే ప్రభాకర్ సోదరుడు రామక్రిష్ణ మరణించి దశధిన కార్యక్రమము జరగక ముందే అన్న ప్రభాకర్ చనిపోవడం చాలా చాలా బాధాకరమని , కుటుంబ సభ్యులు రామక్రిష్ణ మరణించిన బాధలో తేమూరు కోక ముందే ప్రభాకర్ చనిపోవడం విచారకరం , భాధకారం ఇంట్లో ఇద్దరు సోదరులు చనిపోవటం ఇంక భాధకరమని. పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు అందరికి చెప్పు కోనుచు భాదపడ్డారు ,ప్రభాకర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు,

# బాధల్లో గల కుటుంబానికి అండగా తిర్యాణి పోలీసులు

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-కొమురం భీం జిల్లా తిర్యాణి మండలంలోని తలండి గ్రామపంచాయతీలో గల కోయతలండి గ్రామంలో రాత్రి కురిసిన వర్షానికి ఆత్రం గోపాల్ అనే వ్యక్తి ఇల్లు కూలిపోయింది సమయానికి ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది ఈవిషయం తెలుసుకున్న తిర్యాని ఎస్సై తీగల మాధవ్ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి కుటుంబానికి పరామర్శించారు అనంతరం కుటుంబ సభ్యులకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాల్ కుటుంబానికి అండగా ఉంటామని ప్రజలకు ఏ అవసరం వచ్చినా పోలీసులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో శంకర్ కానిస్టేబుల్ గ్రామస్తులు గంగారం వినోద్ తదితరులు పాల్గొన్నారు




# భారీ వర్షాలు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ నితీష్ వి పాటిల్.**

**అక్షర విజేత కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




వాతావరణ శాఖ సమాచారం ప్రకారం 31-08-24 శనివారం నుండి బుధవారం04- 09 -24 వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ పంచాయతీ మరియు గ్రామ పరిధి లోని. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని. జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా అధికారులందరూ సమైక్యంగా పనిచేసే ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని జిల్లా అధికారులకు ఆదేశించారు.

# కాగజ్ నగర్లో పోలీసుల కార్డెన్ సర్చ్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలోని



కాపువాడలో శనివారం ఉదయం కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్, సిఐ శంకరయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను పట్టుకున్నారు. అనంతరం కాగజ్ నగర్ డీఎస్పి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, వాహనాల నూతన చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కార్డెన్ సర్చ్ లో ముగ్గురు సిఐలు, 10 మంది ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్..



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ పలు వివరాలను అరా తీశారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

# భీంగల్ లో కోర్టును ఏర్పాటు చేయాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పట్టణ కేంద్రంలో కోర్టును ఏర్పాటు చేయాలంటూ భీంగల్ సర్వ సమాజ్ కమిటీ ఆద్వర్యంలో శనివారం తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చెవ్వ అశోక్, ఉపాధ్యక్షులు గంగాదాస్ మాట్లాడుతూ భీంగల్ మండలం కేంద్రంలో గతంలో 2007 సంవత్సరంలో భీంగల్ లో కోర్టు మంజూరు అయిందని తెలిపారు. భీంగల్ కోర్టు ఏర్పాటు చేస్తూ దానికి సంబంధించిన గజిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైందని వారు పేర్కొన్నారు. కొన్ని కారణాలవల్ల భీంగల్ లో ఏర్పాటు కావాల్సిన కోర్టు ఆర్మూర్ వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. భీంగల్ కు మంజూరైన కోర్టు ఆర్మూర్ లో ఉండడం వల్ల ఇక్కడి ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమయానికి ఆర్మూర్ కోర్టుకు వెళ్లలేకపోతున్నారని, భీంగల్ లో నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు జరిగిందని, కావున కోర్టును సైతం భీంగల్ లోఏర్పాటు చేసి భీంగల్ చుట్టూ ప్రాంతాల ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. కోర్టు ఏర్పాటుకు భీంగల్ లో అన్ని విధాలుగా అర్హతలు ఉన్నాయని, కావలసిన సౌకర్యాలు సైతం అందిస్తామని భీంగల్ సర్వసభ్య కమిటీ సభ్యులు



తెలియజేశారు. నూతల ప్రభుత్వ హయాంలో నైనా రాజకీయ నేతలు, నాయకులు, అధికారులు పార్టీల అతీతంగా, రాజకీయాలకతీతంగా భీంగల్ ప్రజల సౌకర్యాన్ని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వెంటనే భీంగల్ కోర్టు ఏర్పాటు భీంగల్ మండల ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేయాలని కోరారు. తహసీల్దార్ ను కలసిన వారిలో కార్యవర్గ సభ్యులు లింబాద్రి, నర్సయ్య, సత్యనారాయణ నవీన్, గంగాధర్, రంజిత్, అడ్వకేట్ చైతన్య, సురేష్ లు ఉన్నారు.

# పాలమాకులే గురుకుల బాలికల కళ్ళల్లో కారం కొట్టిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మాదిగ సంక్షేమసంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు**



**అక్షర విజేత పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు.మాట్లాడుతూ,తెలంగాణరాష్ట్రములోని. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల.పరిధిలోని పాలమాకులేగురుకుల పాఠశాలబాలికలు అన్నం బాగాలేదు అన్నందుకు గురుకుల పాఠశాల బాలికల కళ్ళల్లో కారం.కొట్టిన సిబ్బంది బాల బాలికలపై విచక్షణ రహితంగ ప్రవర్తించిన సిబ్బందిని విధుల నుండి పూర్తిగా రిమువ్ చేయాలని. చిన్న పిల్లలపై అమానుషంగా ప్రవర్తించిన వారిని ఉపేక్షించ కోడదని వారినీ కఠినముగా శిక్ష పడేలా



ప్రభుత్వము వారు చేయాలని, గురుకుల పాఠశాలలో నీటి సమస్య కోడా వుందని సిబ్బందికి చెప్పినా, టెన్త్ పరీక్షల్లో ఫెయిల్ అవుతారని సిబ్బంది భయపెడుతున్నారని,కళ్ళలో కారం కొట్టి నందుకు బాలికలు ఎక్కి ఎక్కి ఏడ్చారనీ, సిబ్బంది తీరుపై బాలికలు ప్రశ్నిస్తే బాలికలను భూతులు తిడు తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే శంషాబాద్ మండల పరిధిలోని.పాలమాకులే గురుకుల పాఠశాల బాలికలను పరామర్శించి,గురుకుల పాఠశాలలో వున్న వివిధ రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించి, బాలికలపై విచక్షణ రహితంగా ప్రవర్తించిన సిబ్బందిని వీధుల నుండి రిమువ్ చేయాలని. వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకోవాలని. ఆయన అన్నారు,

# పాలెం ఉన్నత పాఠశాలను పరిశీలించిన నోడల్ అధికారి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మోర్తాడ్ మండల నోడల్ అధికారి సమ్మిరెడ్డి శనివారం సందర్శించి పరిశీలించారు. మండల నోడల్ అధికారి సమ్మిరెడ్డి పాఠశాలలను సందర్శించి ఆయా తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులకు విద్యపై గల ప్రతిభను, విద్యార్థులు రాసినటువంటి పరీక్షల గురించి, బేస్ లైన్ టెస్ట్, ఎల్.ఐ.పి లర్నింగ్, ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంల పరికరం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గల ఆవరణను, మధ్యాల భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఉపాధ్యాయులు డైరీ రాయాలని, లెసన్ ప్లాన్ రాయాలని, యూనిట్ ప్లాన్ రాయాలని, ఉపాధ్యాయ బృందా సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు మహేష్ కుమార్, చంద్రశేఖర్, నరసింహస్వామి, రాజేందర్, జయశ్రీ, త్రివేణి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# సమాచార శాఖ (ఏఆర్ఈ) సీనియర్ అసిస్టెంట్ కు ఘనంగా వీడ్కోలు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నిజామాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (ఏఆర్ఈ) విభాగంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ చేసిన ఎం.డి రవూఫ్ కు ఆ శాఖ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. దాదాపు ముప్పై సంవత్సరాల పాటు రవూఫ్ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ లోని ఏఆర్ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో పూల మాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. సమాచార శాఖలో ఆయన అందించిన సేవలను సహచర అధికారులు, సిబ్బంది కొనియాడుతూ, శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. తన ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి రవూఫ్ కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరి తోడ్పాటుతోనే తాను ఎలాంటి రిమార్క్ లేకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించగలిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సమాచార ఇంజనీర్ ఉమేష్ చంద్రారావు, రిటైర్డ్ అధికారి కె.రాములు, డీపీఆర్ఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మాజిద్, బాలాజీ, హైమద్ పాషా, సునీల్, పాల్గొన్నారు.



# సైనిక్ క్యాంప్ కు ఎంపిక

**అక్షర విజేత, ఏర్గట్ల :** మండలంలోని ఏర్గట్ల గ్రామానికి చెందిన సుదనవేని శ్రీనివాస్ గౌడ్ కుమార్తె సాత్విక సైనిక్ క్యాంప్ కు ఎంపిక అయింది. జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ బీజెడ్సీఎస్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సాత్విక ఢిల్లీ తల్ సైనిక్ క్యాంప్ కు ఎంపికైంది. వివిధ క్యాంపుల్లో ప్రతిభకనబర్చిన ఎన్.సీ.సీ క్యాడెట్లను ఢిల్లీ తల్ సైనిక్ క్యాంప్ కు ఎంపిక చేస్తారు. రిపబ్లిక్ డే పరేడ్ లాంటి జాతీయ స్థాయి అతిపెద్ద ఆర్మీ విభాగపు క్యాంప్ ఇది. ఈ సందర్భంగా విద్యార్థిని సాత్వికకు కళాశాల ప్రిన్సిపాల్ భారతిరెడ్డి, తదితరులు ఘనంగా సన్మానించారు. ఎన్సీసీ ఏఎన్వో సంధ్యతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది సాత్వికకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాత్విక పలువురు గ్రామస్తులు అభినందించారు.



# కేజీబీవీ పాఠశాల తనిఖీ

**అక్షర విజేత, ఏర్గట్ల :** మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలను శనివారం తహసీల్దార్



శ్రీలత ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో వంటగది, హాస్టల్ గదులు, తరగతిగదులు, మూత్రశాలలు, పాఠశాల ఆవరణను పరిశీలించారు. పదవతరగతి చదువుతున్న బాలికలతో బోధన, సిలబస్ గురించి శుభ్రత పాటించడం గురించి అడిగి తెలుసుకున్నారు. కస్తూరిబా ఎస్.వో సంధ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరం నిర్మాణానికి భూమి పూజ

**అక్షర విజేత, ఎర్గట్ల :** మండలంలోని ఏర్గట్ల గ్రామంలో అయ్యప్ప మందిరం దగ్గర నూతన హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు శనివారం భూమి



పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తునికి శ్రీకాంత్, కూశలింబాద్రి,తోకల శ్రీనివాస్, జంగల గంగారం, రాములు గౌడ్, సున్నపు సాగర్, సున్నపు చిన్న గంగయ్య, జుంగల లక్ష్మణ్ పూజారి రజినీకాంత్ పాల్గొన్నారు.

# అంజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో చివరి శ్రావణమాసం శనివారం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.ఉదయం నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్నారు.
ఆలయ పరిసరాలు,కోనేరు,ప్రసాదాల వద్ద భక్తుల రద్దీతో తో కిటకిటలాడింది,చెక్ పోస్ట్ వై జంక్షన్ కూడలి వద్ద,పార్కింగ్ స్థలాలలో భక్తుల వాహనాల తో రద్దీగా మారింది ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.



అక్షర విజేత

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

-క్షేత్రస్థాయి అధికారులతో వీ.సీ సమీక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ** : సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా మండలాల ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీల కార్యదర్శులతో సమీక్ష జరిపారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగీ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగీ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని, నిలువ నీరు ఉన్న చోట, మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పీ.హెచ్.సీ ల నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసుల నమోదు వివరాలను తెప్పించుకుని, ఎక్కడైనా డెంగీ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బైటెక్స్, టేమీఫోస్, ఫైరిత్రాన్, మెలాథీన్ మందులను అన్ని గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని, వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న రోజులలో సీజనల్ వ్యాధులు మరింతగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున, అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తతో కూడిన చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ అలర్ట్ నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ** : రానున్న 48 గంటలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 220183 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, కంట్రోల్ రూమ్ ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనట్లు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏ సమయంలోనైనా ప్రజలు ఫోన్ ద్వారా కంట్రోల్ రూంకు సమాచారం తెలుపవచ్చని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని కలెక్టర్ తెలిపారు.

# మహిళలు , చిన్నపిల్లల రక్షణే మా ప్రథమ ధ్యేయం

మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు.

మహిళలు, చిన్నపిల్లలకు చట్టాలపై షీ టీం మరియు భరోసా టీం ద్వారా జిల్లాలో అవగాహన సదస్సుల నిర్వహణ

మహిళలు ర్యాగింగ్ ,ఈవ్టీజింగ్, హింసకు గురి అయినట్లయితే జిల్లా షీ టీమ్ లేదా భరోసా కేంద్రాన్ని సంప్రదించండి: జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు మహిళల రక్షణ కోసం షీటీం యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వీరితోపాటు ఉపాధి హామీ పనికి వెళ్లే మహిళలకు కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా ఆగస్టు నెలలో షీటీం ద్వారా నాలుగు కేసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశామని, మరియు రెండు కేసులను కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, అలాగే 20 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు అదేవిధంగా జిల్లాలో 104 హాట్స్పాట్ లను గుర్తించినట్లు తెలియజేశారు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు జిల్లా వ్యాప్తంగ్ల రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని అసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564 కాగజ్ నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు

## ప్రమాదంలో వ్యక్తి మృతి



**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామానికి చెందిన దాసరి సంజీవ్ లారీ ప్రమాదంలో మరణించారు స్థానిక చొప్పదండి ఎస్సై జి అనూష తెలిపిన వివరాల ప్రకారం దాసరి సంజీవ్ తన మోటార్ సైకిల్ పై చాకుంట గ్రామం నుండి చొప్పదండి వస్తు చొప్పదండి శివారులోని భారత్ పెట్రోల్ బంకు వద్ద కు వచ్చేసరికి మోటార్ సైకిల్ పాడైపోయినందున వర్షం కూడా పడుతుండడంతో పెట్రోల్ బంకు దగ్గర అక్కడే ఆగి ఉన్న గుర్తుతెలియని లారీ వెనుక కూర్చొని ఉన్నాడు అదే సమయంలో లారీ డ్రైవర్ అజాగ్రత్తతో లారీ నడపడంతో ఉన్న సంజీవ్ కుడికాలు పైనుంచి లారీ వెనుక టైర్లు పైనుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే అతని అంబులెన్స్ లో కరీంనగర్ తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు కాగా చికిత్స పొందుతూ సంజీవ్ మృతి చెందాడు అతని అన్న దాసరి అనిల్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనూష తెలిపారు

## హెూటల్, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని దిగువ కొండగట్టులోని నిర్వహిస్తున్న హెూటల్,టిఫిన్ సెంటర్లలో శనివారం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు.ఎక్స్పైరీ అయిన నూనెలు,వంట సామాగ్రి,కూల్ డ్రింక్స్,ఫ్రిజ్లో నిల్వ ఉంచిన పాడైన ఆహార పదార్థాలు,ఫంగస్ దుమ్ము అపరిశుభ్రంగా వంట గదులను ఉండడాన్ని గుర్తించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడొద్దు అని యజమానులను హెచ్చరించారు.పాడైన వస్తువులను ఎప్పటికప్పుడు పారేయాలని ఫ్రిజ్లో ఆహార పదార్థాలు పాడైన వాటిని నిల్వ ఉంచవద్దని,ఎక్స్పైరీ అయిన వాటిని వెంటనే పారేయాలని,శభ్రత పాటించాలని నిబంధనలకు విరుద్ధంగా హెూటల్ గాని టిఫిన్ సెంటర్ గాని నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హెూటళ్ళక్కుకుకు లైసెన్స్ లు కూడాలేవని,వారం రోజుల్లో లైసెన్స్ లను రిన్యూవల్ చేసుకోవాలని లేనపక్షంలో వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అంజన్న సేవలో పిఎస్ టియు వైస్ ఛాన్సర్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ టి కిషన్ రావు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ స్వామి వారి శేష వస్త్రం చే సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం రామకృష్ణారావు, ఏ ఈ ఓ అంజయ్య,ఆలయ పర్యవేక్షకులు హరిహర నాథ్ ఆలయ స్థానాచార్యులు కపిందర్ ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులుగా గణపతి, ప్రధాన కార్యదర్శిగా ఎన్ ఆనంద్

**అక్షర విజేత,నారాయణఖేడ్** : నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో శుక్రవారందళితుల హక్కుల పోరాట సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా నాగలిద్ద గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్,జిల్లా సహాయ కార్యదర్శిగా పుప్పాల అశోక్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ..... ఈ జిల్లాలో ఉన్న అట్టడుగు ప్రజల సమస్యల పైన ఈ కమిటీ పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా ప్రజల సమస్యల పైన పనిచేయాలన్నారు.



## ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో నిజామాబాద్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీఓ రాజేంద్రకుమార్ ఒక ప్రకనటలో తెలిపారు. భారీ వర్షాల వల్ల నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 295457 కు సమాచారం అందించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనట్లు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## చిన్నారిని డీకోన్న స్కూల్ బస్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : చిన్నారిని స్కూల్ బస్సు డీ కోట్టిన సంఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో చిన్నారి చేతి తీవ్రగాయాలు కావడంతో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని సుభాష్ నగర్ లో గల హెూలీ మేరీ పాఠశాలలో పిపి-2 చదువుతున్న ఐదు సంవత్సరాల చిన్నారి అపర్ణను ఉదయం తన తండ్రి యాక్టివాపై బడిలో దింపేందుకు వెళ్తుండగా విజ్ఞాన్ పాఠశాలకు చెందిన బస్సు అతివేగంతో ఢీకొంది. అయితే ఇటీవల కొన్ని పాఠశాలలకు చెందిన స్కూల్ బస్సులు అనుభవం లేని డ్రైవర్లు అతివేగం ద్వారా రూరల్ నియమాలను పాటించకుండా బస్సులను నడపడం ద్వారానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అయితే ప్రైవేట్ స్కూల్ బస్సులు నడపే డ్రైవర్లకు కనీసం 20-30 ఏళ్ల అనుభవం ఉంది. అయినప్పటికీ స్కూల్ యాజమాన్యాలు తక్కువ ధరలో బస్సు డ్రైవర్లను ఉద్యోగాలకు నియమించుకొని కాలం వెళ్లదీస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. వైద్యుల సూచన మేరకు మేరుగైన వైద్యం కోసం చిన్నారిని హైదరాబాద్ కు తరలించారు.

## తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లైబ్రరీస్టడీ మెటీరియల్ పంపిణి

అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం చిన్న కిస్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు తెలుగు, హిందీ,ఇంగ్లీష్ మూడు భాషలలో భాషా ప్రావీణ్యం పెంచుకొనుటకు వ్యక్తిత్వ వికాసమునకు ఉపయోగపడే లైబ్రరీ పుస్తకాలను ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి టీ.దుర్గా ప్రసాద్,కార్యదర్శి టీ.మధు సూధన్ సభ్యులు డాక్టర్ టి. కృష్ణ కాంత్,ప్రధానోపాధ్యాయుడు చేన్న శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

-కార్యస్థానాలలో అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశం

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : రానున్న రెండు రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన దృష్ట్యా, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ శనివారం సాయంత్రం సెల్ కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్టీసీ, ఇరిగేషన్, వైద్యారోగ్యం తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాగాల 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, వాగులు, కుంటల్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, తదనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా కార్యస్థానాల్లో ఉంటూ పరిస్థితులను నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చూడాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సమాచారం అందించేలా సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద



బస్సులు జాగ్రత్తగా నడిపేలా ఆర్టీసీ డ్రైవర్లను అప్రమత్తం చేయాలని ఆర్ఎంకు సూచించారు. అవసరమైతే వరద ప్రవాహం ఏర్పడే ప్రాంతాల మీదుగా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో డ్రైనేజీలు, మ్యాన్ హెూల్స్ కూరుకుపోయి వర్షపు జలాలు ఎక్కడికక్కడ నిలిచిపోయే అవకాశాలు ఉన్నందున, ముందస్తుగానే వాటిని శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ తో పాటు ఆయా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లు 24 గంటలపాటు పనిచేసేలా అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఏదైనా సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏ చిన్న నిర్లక్ష్యానికి సైతం తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎగువ ప్రాంతాల నుండి వరద ప్రవాహం వచ్చి చేరే అవకాశం ఉన్నందున శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎవరు కూడా చేపల వేటకు ప్రాజెక్టులు, చెరువులు, నదులలో వెళ్లకుండా కట్టడి చేయాలని, ఆదివారం సెలవు దినమైనందున విద్యార్థులు, యువకులు ఈత సరదా కోసం చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా నిలువరించాలని కలెక్టర్ సూచించారు. సెల్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీపీఓ తరుణ్ కుమార్, సీపీఓ మల్లికార్జున్, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చందాలు బలవంతంగా వసూలు చేస్తే కఠిన చర్యలు

ఎస్సై జి స్వప్న

అక్షర విజేత చంద్రుగొండ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చింతకుంట మండలం గణేశ్ ఉత్సవాల పేరుతో ఎవరైనా బలవంతంగా చందాలు వసూలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జి.స్వప్న ఎస్సై ఓ ప్రకటనలో హెచ్చరించారు. భక్తులు దాతృత్వంతో ఇచ్చిన కానుకలను తీసుకోవాలన్నారు. అంతేకానీ, నిర్బంధంగా ఎవరైనా చందాలకు ఒత్తిడి చేస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మండపాల నిర్వహణకు సంబంధించి స్థానిక పోలీసు అధికారుల ఆధ్వర్యంలో కమిటీల పేర్లను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. శాఖాపరమైన నిబంధనలు పాటించాలని నిర్వాహకులకు ఈ సందర్భంగా సూచించారు.



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. రౌడీషీటర్లకు ముందస్తుగా కౌన్సెలింగ్లు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఉత్సవాల పేరుతో డీజేలు వాడకూడదన్నారు. మండపాల వద్ద ఎలాంటి సంఘటనలు జరిగినా నిర్వాహకులే బాధ్యులని హెచ్చరించారు. ఎవరైనా చందాల విషయంలో బెదిరింపులకు దిగితే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పోలీస్ శాఖలో సుదీర్ఘంగా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం వదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఆగష్టు నెలలో పదవి విరమణ చేసిన వారిలో సి.ఎస్.బి లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సిహెచ్ బాల్ సింగ్ నాయక్, నిజామాబాద్ పోలీస్ శాఖలో సుధీర్ఘ కాలం పనిచేసి పదవి విరమణ పొందారు. వీరికి పోలీస్ ఉన్నతాధికారులు శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి సర్టిఫికేటు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పని వత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని మీరు డిపార్టుమెంటల్ కు చేసిన సేవలు ఎంతో ఘనసీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన ఎల్లవేళల పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. తమ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, బషీర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఎస్ఐ లు సంతోష్ రెడ్డి, సాయన్న, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, వారి కుటుంబ అలాగే వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



## కోతుల హంగామా

సూర్యాపేటనూతనకల్ మండల కేంద్రంలో కోతులు భీభత్సం సృష్టించాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా వందల సంఖ్యలో కోతులు ఊరిని రౌండప్ చేసేసాయి. రెండు గ్రూపులుగా వీడిపోయి.. రచ్చ చేసిన వానర యుద్ధం కిష్కిందకాండ ను తలపించింది. సుమారు రెండు గంటల పాటు అరుపులు, కేకలతో నానా హంగామా చేసాయి. వందల సంఖ్యలో కోతులను చూసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఎక్కడ దాడి చేస్తాయోననీ హడలి పోయారు. చివరకు పట్టణ వాసులంతా ఏకమై కర్రలతో ప్రతిఘటించడంతో.. అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాయి.అప్పటికే పలు ఇండ్లపై రేకులను ధ్వంసం చేసి గ్రామస్థులకు కొంత ఆస్తి నష్టం మిగిల్చింది వానర సైన్యం.

## కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుతాం

**ఎంపీ తనయుడు రాకేష్ శెట్కార్**

**అక్షర విజేత,నారాయణఖేడ్** సంగారెడ్డి జిల్లా ఖేడ్ పరిధిలోని మనూర్ మండలం మాయి కోడ్ గ్రామానికి చెందిన మంగలి మాణిక్యం భార్య గత కొద్దిరోజుల క్రితం



గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని శనివారం ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ వెళ్లి మాణిక్యం కి కుటుంబం సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలైన, నాయకులైన కంటికి రెప్పలా కాపాడుకుంటామని ధైర్యంగ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోమనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్, సేరి సంగప్ప పాటిల్, సుబ్బన్న పాటిల్, అశోక్ పటేల్, శివకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో కుండపోత

**అనంతగిరి పాలవరం ఎస్సీ కాలనీలో**

**నీట మునిగిన ఇల్లులు**

**తెల్ల బండ తండ గ్రామంలో వర్షంతో**

**కూలిన రెండు ఇల్లులు**

**భయాందోళనలో పలు గ్రామాల ప్రజలు**

**అక్షరవిజేత కోదాడ.** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షం కురిసింది. అందులో భాగంగానే సూర్యాపేట జిల్లా కోదాడలో కుండపోత వర్షం కురవడంతో అనంతగిరి, పాలవరం,



గ్రామాల్లోని ఎస్సీ కాలనీ నీట మునిగి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే తెల్ల బండ తండా గ్రామంలో రెండు ఇల్లు కూలి ఇంట్లో ఉన్న సామాగ్రి వరదలో కొట్టుకుపోతున్న వాటిని అక్కడున్న ప్రజలు అందుకున్నారు. ఇదేవిధంగా కోదాడ, చిలుకూరు, నడిగూడెం, మునగాల, మండలాల్లో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

## మున్సిపల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అశ్రిత్ కుమార్



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట సోడా వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అశ్రిత్ కుమార్ మరియు పురపాలక సంఘం నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అశ్రిత్ కుమార్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## సంక్షేమ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

**పి హెచ్ సి లో డాక్టర్లను నియమించాలి**

**ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు కేటాయింపు ప్రాజెక్టు లు పూర్తి చేసిన కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించారు**

**దిసిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు**

**బండారు రవికుమార్**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్, విద్య మరియు వైద్యం సమస్యలు తీవ్రంగా ఉన్నాయి,ఇక్కడ చదువులు పాడయ్యే పరిస్థితి వచ్చింది.పాఠశాలల్లో ఉపాధ్యాయులు పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి భర్తీ చెయ్యడం లేదు మరియు బదిలీల పేరుతో ఇక్కడున్న వారిని వేరే ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఆ ఖాళీలను భర్తీ చెయ్యాలని ప్రభుత్వ రంగ విద్యను, ఏజెన్సీ ప్రాంతీయ చదువును కాపాడాలని కోరారుఅదేవిధంగా 10 టిఎంసి ల సామర్థ్యం కలిగిన కుమురం భీం ప్రాజెక్టు కనీసం 5 టిఎంసి లను కూడా నిలుపుకోలేకపోతున్నది.దానిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.వెంటనే దాని మీద దృష్టి సారించి నిధులు కేటాయించాలి మరియు కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యి దాదాపు 10 నెలలు పూర్తవుతున్న ప్రజాప్రతినిధులు పరిశీలించడం లేదు, పరిశీలిస్తే దాని పనితీరు ఎలా ఉందనేది ఒక అవగాహనను వస్తుంది.దాని బాగు కొరకు కృషి చెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారుఅదేవిధంగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కు నూతన ప్రభుత్వం నిధులు కేటాయించిందని ప్రకటించినా, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని దివాలా తీయించింది ఆరోపించినా, ప్రస్తుత ఐ.ఏ.ఎస్ , ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించకుండా పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారుమంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలి. ప్రాణహిత ప్రాజెక్టు యొక్క అవసరం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ఎంతైనా ఉందని అన్నారుజిల్లాలో వైద్య శాఖ పరిస్థితి దయనీయంగా ఉందని,సబ్




సెంటర్, ప్రైమరీ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మండల లేదా జిల్లా కేంద్రాలలో 44 మంది వైద్యులు ఉండాల్సిన స్థానంలో కేవలం 12 మంది మాత్రమే ఉన్నారు.ఈ గిరిజన ప్రాంతంలో విషజ్వరాలు తీవ్రంగా ఉన్నాయి, తాజాగా ఇంటర్ చదువుతున్న బాలిక విషజ్వరం కారణంగా మృతి చెందడం కలచివేస్తుంది, సరైన వైద్య సదుపాయం, రవాణా సౌకర్యం లేని ప్రాంత ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నారు.టెక్నీషియన్, ఏ.ఎన్.ఎం, నర్స్, ఖాళీగా ఉన్న వైద్య పోస్ట్ లు తొందరగా భర్తీ చేసి అమాయకుల మరణాల్ని ఆపాలని కోరుతున్నాం.అలాగే ప్రభుత్వం చొరవ చూపి జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి.విద్య శాఖ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు నీళ్ళు, మరుగుదొడ్లు రక్షణ ప్రహారి గోడ వంటి కానీస వసతులు లేవు మరియు గిరిజన బాలికల డిగ్రీ, ఆశ్రమం బాలికల పాఠశాలకు సొంత భవనాలు లేవు. అద్దె భవనాల్లో దయనీయ స్థితిలో కొనసాగుతున్నాయి. దయచేసి ఇప్పుడు చెప్పిన వాటన్నిటికీ సొంత భవనాలు నిర్మించి పూర్తి వసతులు కల్పించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని సిపిఎం పార్టీ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నాం%ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కుషన్న రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దుర్గం రాజ్ కుమార్ ముంజం ఆనంద్ కుమార్ జాదవ్ రాజేందర్ ముంజం శ్రీనివాస్ గొడిసెల కార్తీక్ పాల్గొన్నారు

## అక్రమ మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

**అక్షర విజేత, కొమురవెల్లి:** ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్న ఆరు టిప్పర్లను, ఒక హిటాచి, లను శనివారం రోజున పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొమురవెల్లి పోలీసులు వారిలో రేపాక రాజు గ్రామం కొండపాక, పూలమైన తరుణ్ గ్రామం గురువన్నపేట, దున్నపోతుల జంపయ్య, గ్రామం కొనాయిపల్లి, తిరుపాటి రాజు, గ్రామం కొండపాక, శివరాత్రి యాదగిరి, వడ్డెర కాలనీ సిద్దిపేట పట్టణం, రేపాక భాస్కర్ గ్రామం కొండపాక, సంపంగి రాజు గ్రామం మర్పడగా, సునోజ్ రాజు గ్రామం కుకునూరుపల్లి, రేపాక రాజు గ్రామం కొండపాక లపై 9 మంది కలసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అయినాపూర్ గ్రామ శివారులో అక్రమంగా మట్టిని తవ్వి టిప్పర్లల్లో నింపుకొని వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొమరవెల్లి పోలీసులు వెళ్లి హిటాచి మరియు టిప్పర్లను సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన వాహనాల వివరాలు ఇలా వున్నాయి ఎవి %ఝూ27ు9401 (ాశ్ఖీునవను), ఝూ23ు1916 (ాశ్ఖీునవను), ఝూ13ఖూ7134 (ాశ్ఖీునవను), ు+07ు3645 (వఎజ్ూఎ), ఝూ12ఖఱ9866 (వఎజ్ూఎ), ఝూ36ు4190 (వఎజ్ూఎ%), ఒక హిటాచ్.

కొమురవెల్లి ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ మేడమ్



ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో, పట్టణాలలో ఇసుక, మట్టి, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** వచ్చే 3 రోజులలో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరం నుండి ఎస్. పి. శ్రీనివాస్ రావు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు ఆసిఫాబాద్ కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు కాసబోయిన సురేష్ లతో కలిసి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ నీటిపారుదల శాఖల అధికారులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు జిల్లాలో భారీగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున వాగులు, వంతెన కల్వర్టుల వద్ద సిబ్బందిని నియమించి ప్రజలు అటువైపుగా వెళ్లకుండా పర్యవేక్షించాలని చెరువులు కాలువలు తెగిపోకుండా నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు వరద ప్రభావిత ప్రాంతాలు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించి లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించాలని తెలిపారు పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంచినీటి వనరులలో క్లోరినేషన్ చేయాలని తెలిపారు ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత

# దూకుడు పెంచిన హైడ్రా

ఎంతటి వారైనా ఎవ్వరిని వదలం
హైడ్రా కమిషనర్ రంగనాథ్
అమీన్ పూర్ లో సుడిగాలి పర్యటన



**అక్షర విజేత పటాన్చెరువు**అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు కుంటల పరిరక్షణే లక్ష్యంగా హైడ్రా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లల పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై అందిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని కూల్చివేస్తోంది.శనివారం నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్ పూర్ లో విస్తృతంగా పర్యటించారు. దీంతో, అక్కడ అక్రమ నిర్మాణాలపై క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించారు. అమీన్పూర్ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు, కుంటలను కమిషనర్ రంగనాథ్ తనిఖీ చేశారు. ఎఫ్టిఎల్ బఫర్ జోన్ నాలా కబ్జాలపై ఆరా తీశారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నిర్మించిన కట్టడాల వెనక ఎంతవారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యలతో బడా బిల్డర్లు నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నోటీసులు అందించిన వెంటనే కూల్చివేతల చర్యలను ప్రారంభిస్తామన్నారు. చెరువులు కుంటలు నాళాల పరిరక్షణకు హైడ్రా పనిచేస్తుందన్నారు. అక్రమ నిర్మాణాలు ఎలా జరిగాయో అనుమతులు ఎలా వచ్చాయో సమగ్రంగా అన్ని విషయాలను బయటపెట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు, చెరువులు కుంటలు నాళాలు కబ్జాకు గురయ్యాయి అన్న ఫిర్యాదులు అందితే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకయ్యే కరెంటు ఖర్చు నేనే భరిస్తా

నిర్వాహకులను విద్యుత్ శాఖ ఇబ్బంది పెట్టొద్దు
తొమ్మిది రోజులపాటు కనీస సౌకర్యాలు కల్పించండి
ప్రత్యేక ఆంబులెన్స్ లు ఏర్పాటు చేయండి
కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్




**అక్షర విజేత, కరీంనగర్:** గణేష్ మండపాల వద్ద కరెంటు సౌకర్యం కల్పించే విషయంలో విద్యుత్ శాఖ అధికారులు మండప నిర్వహకులను ఇబ్బందులకు గురి చేయొద్దని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. మండపాల నిర్వహణకు అయ్యే విద్యుత్ చార్జీలను నేనే చెల్లిస్తానని దయచేసి మండప నిర్వహకులను బిల్లులు అడగొద్దు.. ఈరోజు నుండే కరెంటుకు ఇబ్బందులు లేకుండా, గణేష్ విగ్రహాలు తీసుకొచ్చే సమయంలో, కరెంటు తీగలు అడ్డు తగలకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని అన్నారు. శనివారం కరీంనగర్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల నిర్వహించే నిర్వహకులంతా తప్పనిసరిగా తొమ్మిది రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజిస్తేనే కోరిన కోర్కెలు నెరవేరుతాయని, అందుకు తానే నిదర్శనమని అన్నారు. గత 30 ఏళ్లుగా నిత్యం భగవంతున్ని పూజిస్తున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించి కరీంనగర్ ను ఆదర్శంగా నిలుపుదామని కోరారు. నిమజ్జన ఉత్సవాల సమయంలో ప్రత్యేకంగా అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని, భోజన సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూడాలని, ఈ విషయంలో అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రులు, హెూటల్స్ అసోసియేషన్ నాయకుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# రహదారి ఇలా.. ప్రయాణించేది ఎలా?





**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:**నెన్నెల మండలంలోని చిత్తాపూర్ గ్రామం నుండి జెండా వెంకటాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి అద్వానంగా మారి ఆ దారి గుండా వెళ్లే వాహనాదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై మొరం వేయాల్సి ఉండగా, మొరంకు బదులు చావుడు మట్టి పోశారు. దానిపైన చిప్స్ కంకర పోశారు. దీంతో రహదారిపై వాహనాలు ప్రయాణిస్తే గుంతలు ఏర్పడి హనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసింది అంటే రహదారిపై ఏర్పడిన గుంతలలో నీరు నిలిచి కనీసం ప్రజలు నడవడానికి కూడా వీలు లేకుండా ఉంటుంది. అత్యవసర సమయాల్లో బయట నుండి గ్రామానికి గ్రామం నుండి బయటకి వాహనాలు వచ్చే పరిస్థితి లేకుండా రహదారులు అద్వానంగా మారాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరారు.

## గగన్ పహాడ్ అప్పచెరువులో హైడ్రా హడల్



**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఇంద్ర హౌసింగ్ సొసైటీ లో అక్రమంగా చెరువులు, నాళాలు, ప్రభుత్వ భూములను కొంతమంది కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. దీని కారణంగా వర్షాలు పడితే భారీగా నీరు చేరి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్యర్వంలో హైడ్రా ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో అక్రమ కట్టడాలు చేపట్టారు. వివరాల లోకి వెళితే.. వరుసగా అక్రమ నిర్మాణాలు కూల్చివేత పనుల్లో మునిగిపోయారు 'హైడ్రా' అధికారులు. ఇరిగేషన్ అధికారులు రాజేంద్రనగర్ నియోజకర్గంలో గగన్ పహాడ్ లో అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ అప్ప చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగిస్తున్నారు. ఇక్కడ అక్రమంగా ఓ ప్లాస్టిక్ గోదాం నిర్మించగా దాన్ని కూడా కూల్చివేశారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : నిజామాబాద్ జిల్లాలోని సెంట్రల్ జైలుకు బీటీ రోడ్డుకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం శంకుస్థాన చేశారు. ప్రారంభించారు. జైలు మార్గంకు రోడ్డు మార్గం లేకపోవడంతో 17 ఏళ్లుగా జైలు అధకారులు వాహనాల రాకపోలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజామాబాద్ రూరల్ పరిధిలోని బోధన్ రోడ్డు నుంచి జిల్లా కారాగారం వరకు రూ.50 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హరూన్ ఖాన్, జైలు సూపరింటెండెంట్ ఆనంద్ రావు, జైలర్ ఉపేందర్ రావు, రాజశేఖర్, డిప్యూటీ జైలర్ సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# శంషాబాద్ తిరుపతి విమానం అర్ధాంతరంగా రద్దు

ఎయిర్ లైన్స్ ప్రతినిధులతో ప్రయాణికుల వాగ్వాదం

**అక్షర విజేత రాజేంద్రనగర్**శంషాబాద్ తిరుపతి విమాన సర్వీస్ ను ఎయిర్ లైన్స్ ప్రతినిధులు అర్ధాంతరంగా రద్దు చేశారు బోర్డింగ్ పాస్లు ఇచ్చిన తర్వాత సర్వీసు రద్దు చేయడంతో ఆగ్రహించిన ప్రయాణికులు ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ సంఘటన శంషాబాద్ విమానాశ్రయంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎయిర్పోర్ట్ అధికారులు, ప్రయాణికుల కథనం ప్రకారం.. శంషాబాద్ నుంచి తిరుపతికి శుక్రవారం సాయంత్రం 6.45 గంటలకు వెళ్లే స్పైస్ జెట్ ఎయిర్లైన్స్ ఎసీ-2917 విమాన సర్వీస్లో 40 మంది టికెట్లు బుకింగ్ చేసుకున్నారు. సకాలంలో విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికులకు ఎయిర్లైన్స్ ప్రతినిధులు బోర్డింగ్ పాస్ లు జారీ చేశారు.విమానం కోసం ఎదురు చూస్తున్న వారికి ఎయిర్లైన్స్ ప్రతినిధులు గంట ఆలస్యమవుతుందని పేర్కొన్నారు. రెండు గంటలు గడిచినా విమానం రాకపోవడంతో సహనం కోల్పోయి ఎయిర్లైన్స్ ప్రతినిధులను నిలదీయగా విమాన సర్వీస్ రద్దు చేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్యం కోసం తిరుపతికి వెళుతున్నాం.. మరో విమానంలో పంపించాలని హైదరాబాద్ కు చెందిన సుజనప్రియ వేడుకున్నా స్పందించలేదు.



అక్షర విజేత

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్‌గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నకోడూరు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను, కరెంట్ స్తంభాలను తాకవద్దన్నారు.రాబోయే 3 రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లుతున్న చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని, సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నవీపేట్ లో మినీ ట్రాలీ చోరి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిది :** నవీపేట్ మేకల సంత నుంచి మినీ ట్రాక్ వాహనంచోరికి గురైంది. శనివారం టీఎస్ 16 యూఏ 7229 మినీ ట్రక్ ట్రాలీ నవీపేట్ మేకల అంగడి వద్ద నుండి గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించినట్లు తెలిపారు. బోధన్ కు చెంది ముజాహిద్ అనే వ్యక్తి మేకలు కొనుగోలు చేసేందుకు నవీపేట్ లోని మేకల సంతకు వచ్చాడు. సంత వద్ద ఓ షాప్ వద్ద వాహనాన్ని పార్కు చేసి సంతకు వెళ్లాడు. అనంతరం తిరిగి వచ్చి చూసే సరికి వాహనం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ని పరిశీలించగా మినీ ట్రాక్ ను దొంగిలించినట్లు గుర్తించారు. ఎవరికైనా మినీ ట్రాక్ వాహనం కనబడితే , అతడిని గుర్తు పట్టిన వెంటనే 8712659845 , 8712659843 ఫోన్ చేసి తెలుపాలని కోరారు.

## పార్శనాధుని విగ్రహం చోరీ

**మెదక్**టేక్ మాల్ మండలం వెల్పుగొండ గుట్టపై పార్శనాధుని విగ్రహం చోరీ అయింది. గతంలోనూ పలుమార్లు ఆ విగ్రహం చోరీకి దుండగులు ప్రయత్నించారు. మేకల కాపరి సమాచారంతో విగ్రహం చోరీ వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వెల్పుగొండలోని గుట్టపై కాకతీయుల కాలంలో నిర్మించిన తుంబురీశ్వర ఆలయం ఉంది. దీనికి ఎదురుగా ఉన్న చెరువు మధ్యలో దేవతల గుట్ట ఉంది. దీనిపై క్రీ.పూ. 5వ శాతాబ్దానికి చెందిన పార్శ్వనాథుడి విగ్రహం ఉండేది. 40 రోజుల క్రితం సూరం పల్లి గ్రామానికి చెందిన బ్రహ్మం ఆ విగ్ర హాన్ని అక్కడే చూశాడు. శుక్రవారం మేకల మేత కోసం సాయిలుతో పాటు మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి గుట్టకు వెళ్లారు. ఆ ప్రాంతంలో తాళ్లు, వాహనాల టైర్లు, కర్రలు ఇతర సామగ్రి ఉండడంతో అనుమానం వచ్చి విగ్రహం కోసం వెతకగా కనిపించలేదు. వెల్పుగొండ మాజీ సర్పంచి నారాయణ ఫిర్యాదుతో ఏఎస్సై అక్కడికి చేరుకొని వివరా లు సేకరించి కేసు నమోదు చేశారు. గతేడాది జులైలో ఇదే విగ్ర హాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించి విఫలమయ్యారు

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి:

### ఏఎస్ఐ విజయమని

**అక్షర విజేత, కరీంనగర్:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు లోను కావద్దని, శనివారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు వీడండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి, యువతపై మాదకద్రవ్యాల వాడకం పట్ల ఏర్పడే దుష్ఫలితాలపై వాగేశ్వరీ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు జిల్లా కార్యదర్శి సంద గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ విజయ మణి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. అదేవిధంగా డ్రగ్స్ కు దూరంగా ఉండి చదువుపట్ల శ్రద్ధ వహించి క్రమ శిక్షణతో ఉండాలని అన్నారు. భారత న్యాయ చట్టాలు కఠినంగా ఉన్నాయని, తప్పు చేస్తే కేసుల పాలై జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. అలాగే సెల్ ఫోన్లతో జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా అమ్మాయిల, మహిళల చట్టాలపై విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలని ఏదైనా సమస్య ఉంటే షిటీం కి ఫిర్యాదు చేసుయాలని అన్నారు. విద్యార్థులు భయపడకుండా వారి సమస్య పట్ల పోలీసులకు ఫోన్ ద్వారా కానీ మెసేజ్ ద్వారా గాని ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. విద్యార్థులకు న్యాయం చేయడం కోసమే షీటీం లు ఉన్నాయని దాని యొక్క ప్రాధాన్యతను కూడా ఈ సందర్భంగా వారు వివరించారు. షీటీం ద్వారా అనేక మంది విద్యార్థులకు అవగాహన కల్పించి ఉన్నత శిఖరాలకు దోహదపడే విధంగా పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక కేసులను పరిష్కరించామని తెలిపారు.




అనంతరం రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ..విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలు చదివి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నీరుగార్చే విధానాలను అవలంబిస్తుందని దాన్ని ఎదుర్కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అలాగే విద్యార్థులు సమాజంలో జరిగే అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా గళం విప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే మహనీయుల జయంతి, వర్ధంతులకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు సామాజిక అంశాల పట్ల కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి సంఘాలు అంటే కేవలం పోరాటమే కాకుండా విద్యార్థులను చైతన్యవంతం చేయడంలో ముందు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షిటీం ల సభ్యులు స్వప్న, పుష్ప జిల్లా గర్ల్స్ నాయకులు నితీష, గీత మయూరి, అక్షయ, శ్వేత రుచిత జిల్లా నాయకులు గణేష్, అరుణ్, హరీష్ ఉమామహేశ్వర్ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిబంధనలు బేఖాతరు

శిఖం, బఫర్ జోన్లలో సైతం దర్జాగా రిజిస్ట్రేషన్లు.

-కాసులకు అధికారుల కక్కుర్తి

-ఉన్నతాధికారుల తనిఖీలు శూన్యం

నిర్మల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేతివాటం

రిజిస్ట్రేషన్ దస్తావేజులకు ఫిక్సుడ్ రేట్

చేతివాటం లేనిదే పని జరుగని వైనం -

మామూళ్ల మత్తులో రిజిస్ట్రేషన్ శాఖాధికారులు

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి,** నిర్మల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చేతివాటం లేనిదే పనులు జరుగడం లేదు. ప్లాట్. ఇళ్లు.ఆడిగేషన్.దస్తావేజుల. మ్యారేజ్ రిజిస్ట్రేషన్లకు డబ్బులు చెల్లిస్తేనే నిర్మల్ రిజిస్ట్రేషన్ శాఖలో పనులు జరుగుతాయి.లేదంటే వారం రోజుల పాటు రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టు బాధితులు తిరుగాల్సిందే.గత కొన్ని నెలలుగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో లంచావతారం జోరుగా నడుస్తోంది.ప్లాట్ రిజిస్ట్రేషన్ కొరకు సదరు వ్యక్తి రూ.500లు. గృహనిర్మాణ రిజిస్ట్రేషన్ కొరకు రూ.10వేలు.మాడిగేషన్ రిజిస్ట్రేషన్ కొరకు రూ.400ల నుండి రూ.500ల వరకు. డాక్యుమెంట్ లీజ్ కొరకు రూ.300లు.పెళ్లి రిజిస్ట్రేషన్ కొరకు రూ.500లు.ఇలా చెల్లించాల్సిందే. జిల్లా రిజిటెస్ట్రేషన్ కార్యాలయంలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న ఈ అవినీతి బాగోతం గత కొన్ని నెలలుగా సాగుతోది. ముఖ్యంగా నిర్మల్ జిల్లా కేంద్రం ఏర్పడటంతో నిర్మల్ పట్టణం 5 కిలోమీటర్ల వరకు పట్టణం విస్తరించడంతో ప్లాట్ల కొనుగోళ్లు ఉపందుకున్నాయి.ఒక్కో ప్లాట్ దస్తావేజుల రిజిస్ట్రేషన్ కొరకు రైటర్ కు రూ.500లు మొదలే చెల్లించాల్సి ఉంటుంది. లేనట్లయితే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ను పరిగణలోకి తీసుకోకపోవడంతో చేసేదేమి లేక కొనుగోలుదారులు డబ్బులు
అప్పగిస్తున్నారు.ఈ వ్యవహారం గుట్టు చప్పుడు కాకుండా గత కొన్ని రోజులుగా కొనసాగుతోంది.

రోజుకు 20నుండి 25 వరకు ప్లాట్ల రిజిస్ట్రేషన్..

నిర్మల్ జిల్లా కేంద్రం కావడంతో పట్టణం విస్తరించడంతో ప్లాట్ల క్రయ.విక్రయాలు జోరుగా గత కొన్ని నెలలుగా






కొనసాగుతున్నాయి. అందుకను గుణంగా ప్రతీరోజు సుమారు 20 నుండి 25వరకు ప్లాట్లను క్రయ.విక్రయాలు జరుగుతున్నాయి.దీంతో పాటు గృహనిర్మాణ రిజిస్ట్రేషన్లు 3 నుండి 5 వరకు పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్లు 5 నుండి 6 వరకు.మాడిగేషన్ రిజిస్ట్రేషన్లు 5. డాక్యుమెంట్ లీజ్లు 8 నుండి 10 వరకు జరుగుతున్నాయి.వీటన్నింటికి రేట్లను ఫిక్సుడ్ చేయడంతో పెద్ద మొత్తంలో చేతివాటం జరుగుతోంది.ఈ విషయమై పలువురు ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో యధేచ్ఛగా చేతివాటం జరుగు తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ముడుపుల చేతివాటానికి కల్లెం వేయాలని కలెక్టర్ ను పలువురు బాధితులు కోరుతున్నారు.

చేతివాటానికి ఫిక్స్ రేట్లు..

ప్లాట్ రిజిస్ట్రేషన్ కొరకు సదరు వ్యక్తి రూ గృహనిర్మాణ రిజిస్ట్రేషన్ కొరకు రూ.మాడిగేషన్ రిజిస్ట్రేషన్ కొరకు రూ.400ల రూ.500ల వరకు.డాక్యుమెంట్ లీజ్ రూ.300లు.పెళ్లి రిజిస్ట్రేషన్ కొరకు రూ ఇలా చెల్లించాల్సిందే.ప్రతీరోజు వేలాది రూ ముడుపులు సబజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం వాటం ద్వారా వెళ్తున్నాయి.వీటిని సబ్స్ కార్యాలయంలోని సిబ్బంది పంచుకుంటున్నట్లు తెలుస్తోంది.

రైటర్ల ద్వారా మామూళ్ల వసూళ్లు..

జిల్లా కేంద్రంలోని సబజిస్ట్రేషన్ కార్యాల జరుగుతున్న మామూళ్ల ముడుపులు కారా కింద ఉన్న దస్తావేజుల రైటర్ల ద్వారా కొ విక్రయదారుల నుండి డాక్యుమెంట్ ఫీజు మామూళ్లను వీరి ద్వారానే వసూలు చే సమాచారం.ఈ తతంగమంతా కార్యాలయ మధ్య వర్తి ద్వారా మామూళ్ల వ్యవహారం కొనసాగుతోంది.గత కొన్ని గుట్టుచప్పుడు కాకుండా మూడు పువ్వలు కాయలుగా ఈ వ్యవహారం కొనసాగా ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

చరవాణిలో అందుబాటులోకి రాని అధికారి

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సబ్బేజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న చేతి వాటం గురించి సమాచారాన్ని సబ్ రిజిస్ట్రార్ అధికారిని కోరేందుకు అక్షర విజేత ప్రతినిది చరవాణి ద్వారా సంప్రదించగా సదరు అధికారి అందుబాటులోకి రాలేదు.

# అన్నంలో పురుగులు వస్తున్నాయి..

విద్యార్థినిల ఆవేదనలు.

విద్యార్థినిల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతా.

పాలమాకుల గురుకుల పాఠశాలను

సందర్శించిన హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే మమ్మల్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలమాకుల గురుకుల విద్యార్థినిలు.నిన్న రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పాలమాకుల గురుకుల పాఠశాలను శనివారం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి శంషాబాద్ మండలంలోని గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థినిలా సమస్యలు అడిగి తెలుసుకున్నారు .ఇందులో భాగంగా గురుకుల పాఠశాల విద్యార్థినులు వారి ముందు తమ గోడు



వెళ్ళబోసుకొని వెక్కి వెక్కి మరీ ఏడ్చారు.అంతేకాకుండా రోజు ఐదు లీటర్ల పాలు పక్కన పెట్టుకుని రోజంతా ఉపాధ్యాయులు చాయ్ తాగుతారని బాలికలు చెబుతున్నారు.అంతేకాదు ఉపాధ్యాయులు సమయానికి రాకుండా 12 గంటలకు వచ్చి,మళ్ళీ సమయం కాకముందుకు వెళ్లిపోతారని తెలిపారు.తాము పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు,తమ పట్ల ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్న తీరు గురించి విద్యార్థులు పూర్తిగా వివరించారు.తమకు మంచినీళ్లు సరిగా ఇవ్వడం లేదని,మంచి ఆహారం కూడా పెట్టడం లేదని,తమకు సైన్స్ ల్యాబ్ లేదని,షూస్ బట్టలు కూడా సరిగా ఇవ్వడం లేదని హరీష్ రావు ముందు విద్యార్థినులు విలపించారు.ఇదంతా విన్న హరీష్ రావు ఈ విషయంపై అధికారులకు వివరిస్తానని,అలాగే అసెంబ్లీలో కూడా ఈ అంశం లేవనెత్తుతానని తెలిపారు.గురుకుల పాఠశాల విద్యార్థినిలకు న్యాయం జరిగే వరకూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు...

# ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?

వాహనాల పార్కింగ్ తో రోడ్డు దాటే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ట్రాఫిక్ పోలీస్ లు , మున్సిపల్ అధికారులు

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు



అక్షర విజేత, కరీంనగర్:కరీంనగర్ నగరంలోని అంబేద్కర్ స్టేడియం నుండి హైదరాబాదు రోడ్డుకు కలిసే రహదారిపై ఇస్థా నుసారంగా వాహనాల పార్కింగ్ చేస్తున్నారని దీనివల్ల రోడ్డు దాటే ప్రజలకు ప్రమాదాలు జరిగి ఆసుపత్రుల పాలవుతున్నారని నిత్యం రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్న ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోడ్డుపై ఉన్న బంకెట్ హాళ్ళకు పార్కింగ్ స్థలాలు లేవని శుభకార్యాలు జరిగితే రోడ్డుపై వాహనాల రద్దీ తీవ్రమైతుందని బంకెట్ హాళ్ళకు వచ్చిన అతిథులు వాహనాలను రోడ్డుపై నిలపడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రహదారి వెంట ఉన్న పాఠశాలల బస్సులు, ట్రావెల్ బస్సులు, లారీలు నిత్యం రోడ్డుపై నిలపడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆక్రోషం వ్యక్తం చేశారు. పార్కింగ్ లేని స్థలాలలో ఫోటోలు కొట్టి



ఫైన్లు వేసే ట్రాఫిక్ అధికారులు ఈ రోడ్డుపై ఉన్న వాహనాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఒకవైపున వాహనాల పార్కింగ్ మరోవైపున స్పీడ్ బ్రేకర్లు లేని మూలంగా వాహనాలు అతివేగంగా రహదారిపై వెళ్లడంతో రోడ్డుపై నుండి వెళ్లే విద్యార్థులు పదవ డివిజన్ హనుమాన్ నగర్ కు వెళ్లే ప్రజలు రోడ్డు దాటాలంటేనే భయంతో వణికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నపిల్లలయితే రోడ్డుపై వెళ్తే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితి ఈ రోడ్డుపై ఉందని వెంటనే అధికారులు స్పందించి ఈ యొక్క రోడ్డుపై వాహనాల పార్కింగ్ ను తీసి వేయాలని, వాహనాల వేగం తగ్గేందుకు స్పీడు బ్రేకర్ లేదా గో స్లో అనే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. లేనిపక్షంలో 10వ డివిజన్ ప్రజల చేత ఆందోళన కార్యక్రమం చేపడతామని పైడిపల్లి రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# మంత్రి సీతక్క ముఖ్య అనుచరుడు రోడ్డు ప్రమాదంలో మృతి

కన్నీరు మున్నీరైన సీతక్క

భద్రాద్రి కొత్తగూడెం మంత్రి సీతక్క ముఖ్య అనుచరుడు జానంపేటకు చెందిన కట్టం సాయి (22 ) బుల్లెట్ ) వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గేదె బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలైనాయి . స్థానికులు ఆటో ద్వారా మణుగూరు లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కట్టం సాయి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి ధనసరి సీతక్క హుటా హుటిన మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని కి



నివాళులర్పించి, మా కుటుంబ సభ్యున్ని కోల్పోయానని కంటతడి పెట్టుకున్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, మా కుటుంబ సభ్యున్ని కూలిపోయానని, నిత్యం నాతోపాటు నా కుమారునితో కలిసిమెలిసి ఉండేవాడని ఆమె అన్నారు. చిన్నతనంలోని తన తండ్రిని కోల్పోయాడని తమ కుటుంబానికి పెద్ద దిక్కు అయినా సాయి మృతి చెందడం ఎంతో బాధగా ఉందంటూ భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. మంత్రి సితక్కను చూసిన కుటుంబ సభ్యులు కన్నీరు మనీరు అవుతుండగా ఎల్లవేళలా కట్టం సాయి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు...

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు తృటిలో తప్పిన ప్రమాదం

మంత్రి పార్చునర్ కారు ముందు టైర్ పంచర్

కరీంనగర్మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రమాదం తృటిలో తప్పింది.రామగుండంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలో ఘటన జరిగంది. రన్నింగ్ లో కాకుండా రామగుండం బి థర్మల్ పవర్ హౌస్ చౌరస్తాలో కారు ఆగిన సమయంలో ముందు టైర్ లో గాలి దిగింది. సిబ్బంది అప్రమత్తమై రోడ్డు ప్రక్కన కారు నిలిపి టైర్ మార్చారు. టైర్ పంచర్ అయిన సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కారులో మంత్రి పొన్నం వున్నారు. కరీంనగర్ నుంచి డిప్యూటీ సీఎం వాహనంలో మంత్రి పొన్నం ప్రయాణించారు.

## ఫణిగిరి గుట్టపై నుంచి జాలు వారుతున్న జలపాతం

పట్టాభి సీతారామచంద్ర స్వామి

ఆలయంలోకి చేరిన వర్షపు నీరు

సూర్యాపేటనాగారం మండలం ఫణిగిరి గుట్టపై శనివారం కురిసిన వర్షానికి జాలు వారుతున్న జలపాత దృశ్యాలు ఆకర్షించాయి. ఈ మేరకు కురిసిన వర్షానికి గుట్టపై నుండి వర్షపు నీరు మొత్తం గుట్ట కింద ఉన్న శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలోకి చేరుకున్నాయి. దీంతో జలపాతంలా వారుతున్న వర్షపు నీరు కండ్లకు కనువిందు చేశాయి. ఆ ప్రాంతం మొత్తం వర్షపు నీటితో జలకళ సంతరించుకుంది.

## మున్సిపల్ సర్వసభ్య సమావేశం రసాభాస

అదిలాబాద్ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. పట్టణంలోని మున్సిపల్ కు చెందిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీకు చెందిన కౌన్సిలర్లు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఆదిలాబాద్ మున్సిపల్ స్థలాలు ఆక్రమాలకు గురవుతున్న మున్సిపల్ యంత్రాంగం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు.

## పొంగు పొర్లుతున్న రుషుల వాగు

నాగర్ కర్నూలునాగర్ కర్నూల్ జిల్లా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. అచ్చంపేట మండలం చౌటపల్లి గ్రామ సమీపంలో భారీగా ప్రవహిస్తున్న ఋషుల వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో మూడు గ్రామాలకు రాకపోకలు బంద్ అయిపోయాయి... గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు...

## జూరాల జలాశయానికి కొనసాగుతున్న వరద..

జోగులాంబ గద్వాల ఆగష్టు 31 రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 45 గేట్ల ద్వారా 3.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.20 లక్షల క్యూసెక్కులుగా ఉంది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో తిమ్మజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్‌కర్నూల్‌లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది

## కరీంనగర్ లో మోస్తారు వర్షాలు

కరీంనగర్ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఓ మోస్తారు గా వర్షం కురుస్తోంది. పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలో భారీ వర్షంకురిసింది. మరో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమైయారు.